## వార్షిక పోలీస్ బులెటిన్‌ను ప్రారంభించిన ఎస్పీ


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ కోటిరెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి28,ప్రభాతవార్త :** 2023 సంవత్సరంలో వికారాబాద్ జిల్లా పోలీస్ అధికారులు ఛేందించిన కేసులు,సాధించిన లక్ష్యాలు, అవర్నెస్ కార్యక్రమాలు,పోలీస్ అధికారులు చేసిన మంచి పనులు మొదలగు అన్ని విషయాలు కలిపి రూపొందించిన 2023 సంవత్సరం వార్షిక పోలిస్ బులెటిన్‌ను బుధవారం జిల్లా ఎస్పీ కోటిరెడ్డి ప్రారం భించారు. జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి,ఎఓ జోతిర్మనీ,వర్టికల్ డిఎస్పీ జానయ్య,ఎఆర్ డిఎస్పీ వీరేష్, డిఎస్‌బి ఇన్స్‌పెక్టర్ రాజు, ఐటిసిటి ఇన్స్‌పెక్టర్ రవి కుమార్,డిసిఆర్‌బి ఇన్స్‌పెక్టర్ వెంకటేశం, ఉమెన్ పిఎస్ ఎస్‌హెచ్‌ఓ చంద్ర శేఖర్, ఆర్ అంజాత్ పాషా,ఎస్ఐ రాధికా ,సిబ్బంది పాల్గొన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## ఇంటర్ పరీక్షల్లో కాపీయింగ్ జరిపితే కఠిన చర్యలు : కలెక్టర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి28,ప్రభాతవార్త :** ఇంటర్మీడియట్ పరీక్షల్లో కాపీయింగ్ జరిపినట్లయితే ఇన్విజిలేటర్స్,చీఫ్ సూపరింటెండెంట్‌లపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి హెచ్చరించారు.బుధవారం ఇంటర్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో పట్టణ కేంద్రంలోని సిద్ధార్థ జూనియర్ కళాశాలలోని పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు.పరీక్షకు హాజరైన విద్యార్థుల వివరాలను కలెక్టర్ అడుగగా ఈ పరీక్ష కేంద్రంలో 593 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావలసి ఉండగా 28 మంది పరీక్షలకు గైర్హాజరు అయ్యారని అధికారులు కలెక్టర్‌కు వివరించారు.ఇంటర్ పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని ,విద్యార్థులు కాపీయింగ్‌కు పాల్పడకుండా ఇన్విజిలేటర్లు కఠినంగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు.కాపియింగ్,విద్యార్థులు ఒకరికి ఒకరు చూసి రాసుకోవడం బిట్స్ క్వశ్చన్‌లకు సిబ్బంది సహకరించినట్లయితే సంబంధితులైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.పరీక్ష కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ పరీక్షలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి28,ప్రభాతవార్త :** జిల్లాలో సిసి రోడ్లుకు సంబంధించి నిర్మాణ పనులను నాణ్యతతో పూరినత చేయాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి,డిఈఎఇలకు ఆదేశించారు. బుధవారం ఉదయం టెలికాన్ఫరెన్సు ద్వారా అధికారులకు సిసి రోడ్ల నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు.జిల్లాలో మంజూరైన సిసి రోడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేస్తూ మార్చి 15లోపు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.మీకున్న వర్క్‌లోడ్‌ను వెరిపై చేసుకోవాలి.రోజుకు ఎంత ,ఎన్ని మీటర్ల సిసి రోడ్డు వేయగలుగుతున్నారు.చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులను జిల్లాలోని రోడ్లకు మంజూరైన నిధులతో అంచనాలను రూపొందించుకొంటూ సిసి రోడ్ల పనులను వేగవంతం చేసి మార్చి 15వరకు నిర్ధేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ సందర్భంగా మండలాల వారిగా సిసి రోడ్ల నిర్మాణ పనుల పురోగతికి సంబంధిత వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఉపాధిహామీ పతక పనులలో భాగంగా ఎఫ్‌టివో జనరేట్ చేస్తూ గ్రామాలలో లేబర్ సమావేశాలు నిర్వహించి లేబర్‌ను మోబి లైజే చేయాలని ,గ్రామస్థులకు ఉపయోగపడే పనులు చేయించాలని ఆదేశించారు.టెలికాన్ఫరెన్సులో పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌లు ఉమేష్,శ్రీరాములు,డిఈలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పట్టు మల్బరీ సాగుపై అవగాహన సదస్సు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి28,ప్రభాతవార్త :** కేంద్ర పట్టు మండలి ,రాష్ట్ర ఉద్యానవన ,పట్టు పరిశ్రమ శాఖ, వికారాబాద్ జిల్లా వారి ఆధ్వర్యంలో వికారాబాద్ ఐడిఓసి,మీటింగ్ హాల్‌లో ఔత్సాహిక పట్టు రైతులకు రైతు దినోత్సవం-పట్టు మల్బరీ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యానవన శాఖ ,పట్టు పరిశ్రమ అధికారి సత్తర్ పాల్గొని మాట్లాడుతూ...తెలంగాణలో పట్టు ఉత్పతినత పురోగమనంలో ఉన్నదని అన్నారు.వరికి ప్రత్యామ్నాయంగా మల్బరీ ,కూరగాయల సాగు చేయాలని కోరారు. మల్బరీ బహువార్షిక పంట,తక్కువ నీటితో ఎక్కువ లాభం అందించగల,సంవత్సరం పొడువునా ఐదుగురికి ఉపాధి కల్పించే పరిశ్రమ అని పేర్కొన్నారు.వికారాబాద్ ప్రాంతం మంచి ఎర్ర చల్క భూములు ఉండడం వల్ల ఉద్యాన పంటలకు అనుకూలం హైదరాబాద్‌కి సమీపాన ఉండడం వలన కూరగాయల సాగు చేపట్టవచ్చని చెప్పారు.అదేవిధంగా పలురు శాస్త్రవేత్తలు పాల్గొని పట్టు పురుగుల పెంపకం గురించి రైతులకు వివరించారు. అదేవిధంగా ప్రైవేట్ ఉత్పత్తుల వాడి రైతులు మోసపోవద్దని కోరారు.అనంతరం మల్బరీ సాగుచేస్తున్న రైతులకు కిట్లు పంపినీ చేశారు.ఇంకా మల్బరీ పెట్టే ఆసక్తి ఉన్న రైతులు శ్రీనివాస్ ఎఎస్‌ఓ 9866956091 నంబర్‌కు సంప్రదించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు ,ఉధ్యాన అధికారి కమల,వైజయంతి కళ్యాణ్,అబ్దుల్ గపూర్,అర్చన, పట్టు పరిశ్రమ అధికారి విజయ్ కుమార్,ఆర్ఎస్ఆర్ఎస్ ములుగు సిబ్బంది,తుయమని ,ఆర్ఈసి వికారాబాద్ ఇసిబ్బంది, మునిరత్నం రెడ్డి, అసిస్టెంట్ పట్టు పరిశ్రమ అధికారి శ్రీనివాస్, ఉద్యాన ,పట్టు పరిశ్రమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## తూంకుంటలో సైన్స్ మేళా

### ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం


విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఇఓ, హెచ్ఎం వసంతకుమారి,పాల్గొన్న ఉపాధ్యాయులు,విద్యార్థులు

**శామీర్‌పేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగ వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాన్ని విద్యార్థులతో నిర్వహించారు. బుధవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తూంకుంటలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఉపాధ్యాయులు,విద్యార్థులు జరుపుకున్నారు. సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు తయారు చేసిన వివిధ సైన్స్ నమూనాలు, మేళాగ ప్రదర్శన చేయటం జరిగింది. విద్యార్థుల్లో విజ్ఞాన, వైజ్ఞానిక పరంగ పోటీ తత్వంను పెంచటానికి సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడనున్నట్లు ఎంఇఓ వసంతకుమారి పేర్కొన్నారు. విజ్ఞానశాస్త్రంలోని వివిధ సైన్స్‌కు సంబంధించిన పాఠ్యాంశాల నుంచి పలు అంశాలను ఎంపిక చేసుకుని వాటికి పరికరాలతో చాట్స్, ఇతర వస్తువులతో తయారు చేసి ప్రదర్శించటం అందరిని ఆకట్టుకుందని అన్నారు. విద్యార్థుల్లో సైన్స్ పరంగ మరింత విజ్ఞానం పెరిగి అధ్యయనం, పరిశోధనలు చేయటానికి దోహదపడుతుందని పలువురు అభిప్రాయపడ్డారు. ఉపాధ్యాయుల ప్రోత్సాహంతోనే విద్యార్థులు సైన్స్‌లో రాణించటానికి వైజ్ఞానిక ప్రదర్శనలో పలు నమూనాలతో పాల్గొనటం జరిగిందని విద్యార్థులు కూడ పేర్కొనటం జరిగింది. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థుల్లో మరింత వైజ్ఞానిక, విజ్ఞాన పరంగ మరింత రాణించటానికి సైన్స్ మేళా ప్రదర్శనను నిర్వహించటం జరిగిందని విద్యార్థులు వివిధ రకాలు యూనిట్స్‌తో ప్రదర్శనలో పాల్గొనటం జరిగిందని పేర్కొన్నారు. విద్యార్థులు సైన్స్‌డే వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమంలో ఉత్సాహంగ పాల్గొన్నారు. ఉపాధ్యాయుల ప్రోత్సాహం స్వశక్తితో వివిధ యూనిట్స్ ఎంపిక చేసుకుని సైన్స్ మేళాలలో విద్యార్థులు పాల్గొని వాటి గురించి ఉత్సాహంగ తోటి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధానోపాధ్యాయులు, శామీర్‌పేట మండల విద్యా అధికారి వసంతకుమారి, ఉపాధ్యాయులు వెంకటేశం, తిరుమలేశ్, మేరీ, నాగశారద, శ్రీదేవి, శైలజ, మంజుల, రజిని, అమీనాబి, విద్యార్థులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలు ప్రారంభం

**మొదటి రోజు సజావుగా ఫస్ట్ ఇయర్ పరీక్షలు : డిఐఈఓ కిషన్**
**నేటి నుంచి ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలు షురూ**


మేడ్చల్‌లో ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులు, పరీక్షా కేంద్రంలో పర్యవేక్షించిన డిఐఈఓ కిషన్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో ఇంటర్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమైనాయి. బుధవారం తొలిరోజున ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు సజావుగా, ప్రశాంతంగ జరిగినట్లు జిల్లా ఇంటర్ విద్యా అధికారి కిషన్ పేర్కొన్నారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలకు 68,791మంది (రెగ్యులర్, ఒకేషనల్) విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగ వీరిలో 67,198మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు, 1593మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరు అయినట్లు డిఐఇఓ కిషన్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగ 139పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. పరీక్షలు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12వరకు పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ బుధవారం ప్రారంభం కాగా, ఇక ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొత్తం ఇంటర్ పరీక్షలు 1,31,460మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ పరీక్షలు మార్చి 19వ తేదీ వరకు జరగనున్నాయి. ఇంటర్ పరీక్షలు రాసే విద్యార్థుల కోసం అన్ని పరీక్షా కేంద్రాల్లో సౌకర్యాలు మంచినీరు (త్రాగునీరు), అందుబాటులో వైద్య సిబ్బంది, అదే విధంగ విద్యుత్ సరఫరా ఉండే విధంగ ఏర్పాట్లు చేయటం జరిగిందన్నారు. ఇంటర్ బోర్డు ఆదేశాల ప్రకారం పరీక్షా కేంద్రాలకు ఒక నిమిషం ఆలస్యమైనా అనుమతించరని విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ముందుగానే చేరుకోవాలని ఆయన సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్, అనుమతి ఉండదని స్పష్టం చేయటం జరిగింది. విద్యార్థులు పరీక్షలు ప్రశాంతంగ ఉంటూ రాయాలని డిఐఇఓ కిషన్ తెలిపారు. ప్రతి బెంచ్‌కు ఇద్దరు విద్యార్థులు పరీక్షల కోసం కూర్చునేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. గురువారం ఉదయం ఇంటర్ ద్వితీయ పరీక్షలు ప్రారంభం కానున్నందున విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ఉదయం 8.45గంటల వరకు చేరుకోవాలని పరీక్షలు ఉదయం 9గంటలకు ప్రారంభం కానున్నందున ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతి ఉండదని పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు ముందుగానే చేరుకోవాలని ఆయన సూచించారు.

### తాండూర్‌లో..

**తాండూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** తాండూరులో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. బుధవారం మొదటిరోజు ఇంటర్ పరీక్షలను దృష్టిలో ఉంచుకొని తాండూరు పట్టణంలో 8పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో ఒకేషనల్ విద్యార్థుల కోసం రెండు పరీక్ష కేంద్రాలు, జనరల్ విద్యా ర్థులకు 6 పరీక్ష కేంద్రాలను కేటాయించారు. ఒకేషనల్ విద్యార్థులకు సంబంధించి హైదరాబాద్ రోడ్డు మార్గంలోని టీఎంఆర్జెసీ, టీఎస్‌డబ్ల్యూఆర్ కళాశాలలను, జనరల్ విద్యార్థులకు సంబంధించి ప్రభుత్వ జూనియర్ కళాశాల రెండు కేంద్రాలు, సింధూ బాలికల జూనియర్ కళాశాల, అంబేద్కర్ ఒకేషనల్, సిద్దార్థ, చైతన్య కళాశాలల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. తొలి రోజు 75మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని కస్టోడియన్ మల్లినాథ్ తెలిపారు. మొదటి పరీక్షకు 2429మంది విద్యా ర్థులు హాజరుకావల్సి ఉండగా 2354మంది విద్యార్థులు మాత్రమే హాజరయ్యారని అన్నారు. జనరల్ విభాగంలో 1781 మంది హజరు కావల్సి ఉండగా 1739మంది విద్యార్థులు హజరయ్యారని, ఒకేషనల్ విభాగంలో 648మంది విద్యార్థులు హజరుకా వాల్సి ఉండగా 615మంది విద్యార్థులు హజరయ్యారని వెల్లడించారు. తాండూరు డిఎస్పీ బాలకృష్ణారెడ్డి స్వయంగా పరీక్ష కేంద్రాలను సందర్శించి పర్యవేక్షించారు..


పరీక్షకేంద్రం వద్ద బారులు తీరిన విద్యార్థులు

### విజయవంతంగా సాగిన ఇంటర్ పరీక్ష

**షాద్‌నగర్, ఫిబ్రవరి 28, (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వరనయంలో చేపట్టిన ఇంటర్ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. షాద్‌నగర్ పరిధిలోని ఆరు సెంటర్లలో ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు కొనసాగిన మొదటి పరీక్షకు ప్రథమ సంవత్సరం విద్యార్థులు 2376 మందికి గాను 2229 మంది విద్యార్థులు హాజరయ్యారు. అందులో షాద్‌నగర్ జూనియర్ కళాశాలలో 22 మంది, ప్రతిభ జూనియర్ కాలేజీలో 26, విజ్ఞాన్ జూనియర్ కాలేజీలో 40, విజేత జూనియర్ కళాశాలలో 29, విశ్వభారతి జూనియర్ కాళాశాలలో 18, అదేవిధంగా మొగిలిగిద్ద ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 12 మంది చొప్పున మొత్తం 147 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు కస్టోడియన్ శ్రీకాంత్ మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పరీక్షలకు హాజరైన విద్యార్థులు అరగంట ముందుగా పరీక్ష కేంద్రాలకు హాజరు కావాలని తద్వారా ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు సజావుగా రాయడానికి వీలవుతుందని ఆయన సూచించారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తున్నామని, కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘించకుండా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి

### జిల్లా కలెక్టర్ కె.శశాంక


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కె.శశాంక, పాల్గొన్న వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల మాదిరాగానే ఎన్నికల కోడ్ వర్తిస్తుందని, కోడ్ ఉల్లంఘించకుండా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక పేర్కొన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయ సమావేశ మందిరంలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ కె.శశాంక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ నెల 26వ తేదీన మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదలచేసిందన్నారు. అదే రోజు నుండి ఎన్నికల కోడ్ వర్తిస్తుందని, ఉప ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ మార్చి 4వ తేదిన ఎన్నికల సంఘం విడుదల చేసిందని తెలిపారు.షెడ్యూల్ విడుదలతో మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసన మండలి పరిధిలోని మహబూబ్‌నగర్, నారాయణపేట, జోగులాంబ, గద్వాల, నాగర్‌కర్నూల్, వనపర్తి, వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ఎన్నికల కోడ్ తక్షణం అమలుతోకి వచ్చిందని తెలిపారు. షెడ్యూల్ ప్రకారం మార్చి 4వ తేదీన నోటిఫికేషన్ జారీ, నామినేషన్లకు తుది గడువు మార్చి 11, మార్చి 12న నామినేషన్ల పరిశీలన, నామినేషన్ల ఉపసంహారణకు మార్చి 14 తుది గడువు, మార్చి 28 ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్, ఏప్రిల్ 2న ఓట్ల లెక్కింపు, ఏప్రిల్ 4తో ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని ఆయన తెలిపారు. జిల్లాలో పది మండాలలకు(అమనగల్, ఫరూఖ్‌నగర్, కేశంపేట, కొందుర్గు, కొత్తూర్, మాడ్గుల,తలకొండపల్లి, చౌదరిగూడం, నందిగామ,కడ్తాల్) సంబంధించి 171 మంది ఓటర్లు ఉన్నారని,షాద్‌నగర్‌లోని ఎంపిపి కార్యాలయంలో పోలింగ్ కేంద్రం ఉంటుందని తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో సైతం నియమావళి అమల్లోకి వచ్చిందని అన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్(ఎంసిసి) నిబంధనలు, ఫ్లయింగ్ స్క్వాడ్,సర్విలియోన్ టీంల బాధ్యతలను తెలియజేశారు. జిల్లాలో ఎఫ్ఎస్టి, ఎస్ఎస్‌టి. వియస్‌టి టీములను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంతేకాకుండా త్వరలో టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులోకి తీసుకొస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో మహమూద్ అబ్దుల్‌భారీ, జహింగిర్‌ఖాన్, సాయితేజ,యన్.జగదీశ్వర్,బీఆర్ఎస్ పార్టీ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

## ఇక మల్కాజ్‌గిరి బిజెపి ఎంపి టికెట్ ఈటలకేనా..?

**బిజెపి శ్రేణులలో చర్చనీయాంశంగా మారిన వైనం**
**ఈటల రాజేందర్ నివాసం వద్ద బిజెపి శ్రేణుల సందడి**


మేడ్చల్ జిల్లాలోని మాజీ మంత్రి ఈటల రాజేందర్‌ను నివాసంలో కలుసుకున్న బిజెపి శ్రేణుల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బిజెపి అభ్యర్థిగా మాజీ మంత్రి, బిజెపి జాతీయ కార్యవర్గసభ్యులు ఈటల రాజేందర్ పేరును బిజెపి జాతీయ అధిష్టానం ఖరారు చేసే అవకాశం ఉందని బిజెపి శ్రేణుల్లో జోరుగా ప్రచారం సాగుతుంది. బుధవారం ఉదయం మేడ్చల్ నియోజకవర్గంలోని ఆయన నివాసంకు బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున చేరుకోవటంతో మల్కాజ్‌గిరి ఎంపి బిజెపి టికెట్ ఈటల రాజేందర్‌కు వచ్చె అవకాశం ఉన్నట్లు, ఇక పార్టీ అధిష్టానం అధికారికంగ ప్రకటించాల్సి ఉందని బిజెపి శ్రేణుల్లో ఈ విషయం చర్చనీయాంశంగ మారింది. అయితే దేశంలోనే మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ స్థానం అతిపెద్దది కావటంతో దీన్ని ఎలాగైనా బిజెపి దక్కించుకోవాలన్న ఆకాంక్షలో బిజెపి అధిష్టానం ఉన్నట్లు స్పష్టం అవుతుంది. అయితే బిజెపి అధిష్టానం నుంచి మాజీ మంత్రి ఈటల రాజేందర్‌కు ప్రచారం చేసుకోవటానికి, ఏర్పాట్లకు సిద్ధం చేయటానికి గ్రీన్‌సిగ్నల్ ఈటలకు వచ్చినట్లు ఇదీ ఎంత వరకు నిజమనేది రెండు, మూడు రోజుల్లో తేలనుంది. మల్కాజ్‌గిరి ఎంపి స్థానంపై బిజెపి పలువురు కీలక నాయకులంత పోటీ చేయటానికి ఇప్పటికే దృష్టి సారించారు. మాజీ మంత్రి ఈటల రాజేందర్‌తో పాటు జాతీయ పార్టీ నాయకులు మురళీధర్‌రావు, మాజీ ఎంపి చాడ సురేశ్‌రెడ్డి, బిజెపి నాయకులు మల్క కొమురయ్యలతో పాటు స్థానిక బిజెపి పలువురు జిల్లాకు చెందిన నాయకులు కూడ మల్కాజ్‌గిరి పార్టీ టికెట్ కోసం ధరఖాస్తులు చేసుకున్నట్లు సమాచారం. అయితే మల్కాజ్‌గిరి ఎంపి నియోజకవర్గంకు పోటీ చేయటానికి మాజీ మంత్రి ఈటల రాజేందర్‌కు పార్టీ అధిష్టానం సమాచారం ఇచ్చినట్లు పార్టీ వర్గాల ద్వార తెలుస్తుంది. మల్కాజ్‌గిరి స్థానానికి పోటీ తీవ్రంగ ఉన్నందున బిజెపి టికెట్ అధికారికంగ ప్రకటించే వరకు వేచి చూడాల్సిన అవసరం ఉందని కూడ పార్టీ వర్గాల్లో చర్చలు నడుస్తున్నాయి. మాజీ మంత్రి ఈటల రాజేందర్ మాత్రం మల్కాజ్‌గిరి నుంచి ఎంపిగా పోటీ చేయటానికి రంగం సిద్ధం చేసుకుంటున్నట్లుగా బిజెపి శ్రేణులు భావిస్తున్నారు. ఇప్పటికే బిజెపి విజయ సంకల్పయాత్రలోనూ జోరుగా ప్రచారం కటౌట్‌లు, ఫ్లెక్సిల, బ్యానర్ల ఏర్పాటుతో స్పష్టం అవుతుంది. బిజెపి జాతీయ అధిష్టానం మల్కాజ్‌గిరి ఎంపి సీటు బిజెపి టికెట్ అధికారికంగ ఖరారు జరిగే వరకు కొంత వరకు డైలామాగ ఉంటుందని పలువురు పార్టీ వర్గాలు కూడ భావిస్తున్నాయి. మేడ్చల్ నియోజకవర్గంలో ఉన్న మాజీ మంత్రి ఈటల రాజేందర్ నివాసం వద్ద మాత్రం బుధవారం ఉదయం నుంచి బిజెపి శ్రేణుల రాకలతో సందడిగా మారిందని చెప్పవచ్చు.

# భూ వివాదాలు, సివిల్ తగాదాల్లో పోలీసుల జోక్యం ఉండదు

### జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి



**వికారాబాద్,ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** భూ వివాదాలు, సివిల్ తగాదాలు వంటి విషయాలలో పోలీసుల ఎలాంటి జోక్యం ఉండదని జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఈ విషయమై ఎస్పీ కోటిరెడ్డి అధికారిక ప్రకటన విడుదల చేశారు. వికారాబాద్ జిల్లా పరిగి డివిజన్ దోమ మండలంలోని తిమ్మాయిపల్లి గ్రామ శివారులోని సర్వే నెం. 50/ఎ/1 గల దానిలో మొత్తం 1.9 ఎకరాల భూమిని 2018 సంవత్సరంలో ఉదాన్ రావు పల్లి గ్రామానికి చెందిన సయ్యద్ అయ్యూబ్, తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన చీమ రాములమ్మ వద్ద కొనుగోలు చేసి కబ్జాలోకి వెళ్లలేదు. ఇట్టి భూమి విషయంలో తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన చీమ రాములమ్మ, ఆమె కుటుంబ సభ్యులకు, దోమ మండలం ఉదాన్ రావు పల్లి గ్రామానికి చెందిన సయ్యద్ అయ్యూబ్, అతని అ ఎచరుల మధ్య తగాదాలు జరుగుతువున్నాయి. ఈ విషయమై 02.08.2021 న తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన హరిజన సత్తయ్య ఫిర్యాదుపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి చీమ రాములమ్మ, ఆమె కుటుంబ సభ్యులపై దోమ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి జైలుకు పంపడం జరిగిందని ఎస్పీ తెలిపారు. చీమ రాములమ్మ ఆమె కుటుంబ సభ్యులు జైలులో ఉన్న సమయంలో సయ్యద్ అయ్యూబ్, ఇట్టి భూమి లోకి వెళ్ళి చుట్టూ కడీలు పాతడం జరిగింది. తదనంతరం చీమ రాములమ్మ ఆమె కుటుంబ సభ్యులు జైలు నుంచి వచ్చిన తర్వాత ఇట్టి పొలంలోకి వెళ్ళి, వ్యవసాయం చేయడం, ఆ తరువాత తన కొడుకు చీమ గోవర్ధన్ చనిపోవడంతో అట్టి గోవర్ధన్ యొక్క శవంను ఇట్టి పొలంలో పూడ్చి పెట్టడం జరిగిందని ఎస్పీ పేర్కొన్నారు. 05.02.2024 న తిరిగి ఇట్టి భూమి విషయంలో గొడవలు కావడంతో సయ్యద్ అయ్యూబ్ దోమ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. దీంతో వారిపై కేసు నమోదు చేసి ప్రస్తుతం విచారణ చేపట్టడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ విషయమై చుట్టు పక్కల రైతులు, గ్రామస్తులను విచారించగా, ప్రస్తుతం వివాదంలో ఉన్న భూమి యొక్క సర్వే నెం. 43 అని, దీనిలో చీమ రాములమ్మ, వారి కుటుంబ సభ్యులే ఎప్పటి నుంచో సాగు చేస్తున్నారని, చీమ రాములమ్మ సయ్యద్ అయ్యూబ్ కు అమ్మిన భూమి యొక్క సర్వే నెం. 50 అని, ఇట్టి సర్వే నెం. 50 లోని 1.9 ఎకరాల గురించి ఇరు వర్గాల మధ్య 2018 సంవత్సరం నుంచి వివాదం నెలకొందని విచారణలో తేలినట్లు ఎస్పీ పేర్కొన్నారు. భూ వివాదాలు, సివిల్ తగాదాలు వంటి విషయాలలో పోలీసుల జోక్యం ఉండదని, కోర్టుల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. కోర్టులు, రెవె న్యూ డిపార్ట్మెంట్ నుంచి భద్రత గూర్చి లిఖిత పూర్వకంగా వుంటే తమ ప్రమేయం ఉంటుందని ఎస్పీ స్పష్టం చేశారు. కొంత మంది ప్రజా సంఘాల నాయకులు స్వలాభం కోసం ఇట్టి భూమిని సయ్యద్ అయ్యూబ్‌కు కబ్జా ఇప్పించాలని అతనితో కుమ్మక్కై పోలీసులపై ఒత్తిడి తీసుకరావడం కోసం పోలీసులపై తప్పుడు ఆరోపణలు చేస్తూ పోలీసులను కించపర్చే విధంగా తప్పుడు కథనాలు, అవాస్తవాలు ప్రచురించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ విషయంలో కొంతమంది ఎటువంటి పూర్వాపరాలు ఆలో చించకుండా, పోలీసుల విచారణ కోరకుండా పోలీసులపై తప్పుడు కథనాలు, అవాస్తవాలు ప్రచురిస్తున్న వారిపై, యజమాన్యానికి నోటీసులు ఇచ్చి పరువునష్టం దావా కేసులు వేసి చట్టప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు.

# బాల్యవిద్య ఉత్సాహభరితంగా ఉండాలి


సఫారీ కిడ్స్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి

**ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి**

గచ్చిబౌలి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : బాల్యవిద్య ఉత్సాహభరితంగా ఉండాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. నగరంలోని గచ్చిబౌలి ఐటి కారిడార్ నానక్‌రాంగూడలో సఫారీ కిడ్స్ ప్రీ స్కూల్‌ను ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాల్యవిద్య విద్యార్థుల భవిష్యత్ జీవితానికి పునాది అన్నారు. సఫారీ కిడ్ ఇండియా చైర్మన్ జితేంద్ర కర్సన్ మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో ఏర్పాటు చేస్తున్న కొత్త కేంద్రం తమ ప్రయాణానికి నాంది పలుకుతుందని, నగరంలో ఉన్న అద్భుత అవకాశాల మీద ఆశాజనకంగా ఉన్నామన్నారు. భారతదేశంలో అత్యధిక సంఖ్యలో ఐటి ఉద్యోగులు ఉన్న నగరాల్లో హైదరాబాద్ ఒకటని, దీన్ని దృష్టిలో ఉంచుకొని టెక్‌పార్కులో డేకేర్‌ను ప్రారంభించాలని నిర్ణయించి నట్లు తెలిపారు. తమ విద్యా విధానం చిన్నారుల భవిష్యత్ మీద దృష్టి కేంద్రీకరిస్తుందని, చిన్నారుల బాల్య విద్యను ఉత్సాహభరితంగా అందించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఫ్రాంచైజీ భాగస్వామి సాహితీరెడ్డితో పాటు పలువురు విద్యావేత్తలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొంపల్లి మున్సిపాలిటీ పురపాలక 2024-25 బడ్జెట్ సమావేశం


సమావేశంలో పాల్గొన్న అధికారులు

కొంపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త : కొంపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో బుధవారం పురపాలక చైర్‌పర్సన్ సన్న శ్రీశైలం యాదవ్ అధ్యక్షతన 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.2314.32 లక్షల అంచనా ఆదాయంతో, రూ.2076.86 లక్షల అంచనా వ్యయంతో, రూ.237,46లక్షల మిగులుతో బడ్జెట్‌ను చైర్‌పర్సన్ ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్ సమావేశంలో 2024-25 యొక్క బడ్జెట్‌ను, 2023-24 యొక్క సవరణ బడ్జెట్‌ను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదిస్తూ తీర్మానించింది. బడ్జెట్ సమావేశం అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ కొంపల్లి మున్సిపల్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామన్నారు. కొంపల్లి మున్సిపల్ ప్రాంతాన్ని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే వివేకానంద, కౌన్సిల్ సభ్యుల సహకారంతో ఎంతో అభివృద్ధి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ కె.శ్రీహరి, వైస్‌చైర్‌పర్సన్ రాత్లవత్ గంగయ్య నాయక్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ పి.ప్రవీణ్‌కుమార్, జూనియర్ అకౌంటెంట్ ఎల్.ప్రణతి, జూనియర్ అసిస్టెంట్ డి.రంజిత్‌కుమార్, వార్డు సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ డే వేడుకలు


విద్యార్థులు చేసిన నమూనాలను తిలకిస్తున్న సందర్శకులు

జీడిమెట్ల, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త : టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ నందు బుధవారం జాతీయ సైన్స్‌డేను పురస్కరించుకుని టివిఆర్ మేనేజింగ్ డైరెక్టర్ టి.వంశీ కృష్ణరెడ్డి ఆధ్వర్యంలో వారి ఆదేశాల మేరకు ఘనంగా సైన్స్‌డే వేడుకలను నిర్వహించారు. టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అపురూప, సత్యవాణి విద్యానికేతన్ ఎస్ఆర్ నాయక్ నగర్, బచ్పన్ ఒలంపియాడ్ స్కూల్ చింతల్, బచ్పన్ ప్లే స్కూల్ సూరారం, టివిఆర్ గీతాంజలి హై స్కూల్ పద్మానగర్ ఫేస్ 2లో సైన్స్‌డే నిర్వహించారు. రామన్ ఎఫెక్ట్ కనుగొనబడిన రోజు కనుక ఈరోజును నేషనల్ సైన్స్‌డేగా జరుపుకుంటారు. ఈ సైన్స్‌డేలో 6వ తరగతి విద్యార్థుల నుండి 9వ తరగతి విద్యార్థులు వివిధ రకాల నమూనాలను తయారు చేసి సందర్శకులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమాన్ని తీర్చిదిద్దిన జ్ఞాపక బృందాన్ని ప్రతిభను కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ టి.కోటిరెడ్డి అకాడమిక్ డైరెక్టర్ డా.సూరా రవిచంద్రారెడ్డి, దీప్తిరెడ్డిలు అభినందించారు.

# బిపిఎస్ ఒలింపియాడ్‌లో అంతరిక్ష పరిశోధలపై అవగాహణ

**జాతీయ సైన్స్‌దినోత్సవ సందర్భంగా చిన్నారులచే ప్రయోగాల ప్రదర్శన**


చింతల్ వెంకటేశ్వనగర్‌లోని బి.పి.ఎస్ ఒలింపియాడ్ స్కూల్‌లో అంతరిక్ష పరిశోదనలపై అవగాహణ కల్పిస్తున్న విద్యార్థులు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: ఏడు ప్రయోగిస్తున్న చంద్రయాన్-3.ఆదిత్యా ఎల్1, వర్శపునీటి నిలువలపై ప్రయోగాలు,ప్రసరణ వ్యవస్థ, సమాచార వ్యవస్థలో రూపుద్దికుంటన్న సమూల మార్పులకు ఆధ్యుడైనసర్ చంద్రశేఖర్ వెంకటరామన్ ఆధ్యుడని బచ్‌పన్ స్కూల్స్ చైర్మెన్ టి.వి.ఆర్. కోటిరెడ్డి అన్నారు. జాతీయ సైన్స్‌దినోత్స వాన్ని పురస్కరించుకుని పాఠశాల ఆవరణలో సర్‌సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ చిన్నారులు ప్రదర్శించిన పరిశోదనాత్మక నమూనాలకు మూల పురుషుడు సర్.సి.వి.రామన్ అని కొనియాడారు. ఈసందర్బంగా ఒకటవ తరగతి నుండి ఏడవతరగతి విద్యార్థులు రూపొందించిన నమూనాలను పరిశీలించి అభినందించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అబినందించారు.

# ఘనంగా టైలర్స్‌డే వేడుకలు


టైలర్స్‌డే సందర్భంగా వెంగళరావునగర్‌లో వేడుకల్లో పాల్గొన్న కన్జ్యూమర్ రైట్స్ ప్రొటక్షన్ ఫారం జాతీయ కార్యదర్శి పి.వి.రవిశేఖర్‌రెడ్డి

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త : టైలర్స్‌డే సందర్భంగా వెంగళరావునగర్ లో బాలాజి వాస్తు శిల్పి వెన్ను అశోక్ కుమార్ శ్రీ బాలాజీ టైలర్ షాపు వద్ద బుధవారం టైలర్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో కన్జ్యూమర్ రైట్స్ ప్రొటక్షన్ ఫారం జాతీయ కార్యదర్శి డాక్టర్ పి.వి.రవిశేఖర్‌రెడ్డి పాల్గొని తెలంగాణలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలను 80ఇంచులలో షర్టుమీద స్టిచ్ చేసి షర్టు బటన్స్ తెలంగాణ మంత్రుల ఫోటోలతో తల సిఎం రేవంత్‌రెడ్డితో తయారు చేసిన ప్రదర్శనలను ప్రారంభించారు. రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న 6గ్యారంటీ పథకాలను అమలు చేసి తీరుతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడం హర్షనీయమన్నారు. ఈసందర్భంగా దీనిని రూపొందించిన వెన్ను అశోక్‌కుమార్‌ను పి.వి రవిశేఖర్ రెడ్డి అభినందించారు.

# ముఖ్యమంత్రి చిత్ర పటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం



అడ్డగుట్ట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్తః తెలంగాణ రాష్ట్రంలో రూ. 500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్‌ల వరకు విద్యుత్ ఉచిత పథకాన్ని ప్రారంభించిన సందర్భంగా అడ్డగుట్ట సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎస్. యాదగిరి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్కల చిత్రపటాలకు అడ్డగుట్టలో పాలాభిషేకం జరిపారు. ఈ సందర్భంగా యదగిరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన అన్ని పథకాలను ఖచ్చితంగా అములు జరుపుతుందని తెలిపారు. ఈ కార్యాక్రమంలో ఎల్లమ్మ, సునీత, లలిత, లక్ష్మీ, కమల, అరుణ, అర్జున్, ఇ. యాదగిరి, పి. యాదగిరి, సాలమ్మ, రాణి, చిలకమ్మలు పాల్గొన్నారు.


విజయగణపతి దేవాలయానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద

# విజయం చేకూర్చే దైవం విజయ గణపతి : ఎమ్మెల్యే కెపి వివేకానంద

పేట్ బషీరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త : 132 జీడిమెట్ల డివిజన్ న్యూ వివేకానందనగర్‌లో నూతనంగా నిరి ్మంచిన విజయగణపతి దేవాలయ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి వివేకానంద ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకుడిని పూజించడం ద్వారా చేపట్టిన ప్రతి పనిలో విజయం చేకూరడమే కాకుండా మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్‌గౌడ్, ఎల్లా గౌడ్, సందీప్, శ్రీనివాస్, దేవాలయ ట్రస్టీ దాస్‌గౌడ్, ట్రెజరర్ బిఆర్ విశాల్, బుచ్చిరెడ్డి, విజయ భాస్కర్‌రెడ్డి, సత్తయ్యగౌడ్, అనిల్ కుమార్, రమణారెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యం పట్ల ప్రతీ విద్యార్థికీ అవగావహన ఎంతో అవసరం

**డబ్ల్యూహెచ్ఓ చీఫ్ మెడికల్ ఆపీసర్ డా. సబినే కపాసి**


కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు

నిజాంపేట్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త : ప్రతీ విద్యార్థికి చదువుతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యం పట్ల అవగావహన ఎంతో అవసరం అని డబ్ల్యూహెచ్ఓ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా.సబినే కపాసి అన్నారు. రాష్ట్రీయ బాలల స్వస్థత, ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా బాచుపల్లిలోని వికాస్ ది కాన్సెప్ట్ స్కూల్‌లో మంగళవారం ఆరోగ్య పరిరక్షణ పట్ల పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం క్యాడ్ కేర్ యూ కే గెట్ సెట్ హెల్తీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డబ్ల్యూహెచ్ఓ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా.సబినే కపాసి మాట్లాడుతూ ప్రతీ పాఠశాలలో కూడా విద్యార్థుల ఆరోగ్య రక్షణ, అవగాహన కార్యక్రమాలకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్‌జె వైద్యులు డా.ఉషారాణి, డా.చిరంజీవి, వికాస్ స్కూల్ డైరెక్టర్ రాహుల్, సీఈఓ సంజీవ్, ప్రధాన ఉపాధ్యాయుడు దుర్గా కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కమ్మలకు 2ఎంపీ సీట్లు ఇవ్వండి

**కాంగ్రెస్ అధిష్టానానికి కమ్మ రాజకీయ ఐక్యవేదిక విజ్ఞప్తి**


ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న అధ్యక్షులు గోపాలం విద్యాసాగర్

హైదరాబాద్,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త: కష్టకాలంలో సైతం పార్టీ వెంట ఉన్న కమ్మ సామాజిక వర్గానికి తెలంగాణలో 2ఎంపి సీట్లు కేటాయించాలని కమ్మ రాజకీయ ఐక్యవేదిక కాంగ్రెస్ అధిష్టానాన్ని విజ్ఞప్తి చేసింది. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేఇన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు గోపాలం విద్యాసాగర్ మాట్లాడుతూ ఖమ్మం, మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానాలల్లో అత్యధిక జనాభా కలిగి ఉన్న తమ సామాజిక వర్గంలో పార్టీ కోసం అహర్నిషలు శ్రమించిన నాయకులు గుర్తించి సీట్లు ఇవ్వాలన్నారు. ముఖ్యంగా స్వాతంత్ర్య ఉద్యమ చరిత్ర కలిగిన కుటుంబానికి చెందిన కుసుమ కుమార్‌కు ఖమ్మం నుంచి, మల్కాజ్‌గిరి నుంచి అన్నె సత్యనారాయణల పేర్లు పరిశీలించా లని కోరారు. ఈసమావేశంలో జనరల్ సెక్రటరీ మంచికలపూడి భానుప్రసాద్, జాయింట్ సెక్రటరీ కొత్తపల్లి శ్రీనివాస్, ట్రేజరర్ బత్తిన శ్రీనివాసరావు, పాలేటి ఉపేంద్ర, రాజకుమూర్, శౌరి రాజు, శ్రీనివాస్‌రావు, సూర్యదేవర లత, శ్రీనివాస్, నాగ సురేష్ పాల్గొన్నారు.

# జాతీయ వైజ్ఞానిక దినోత్సవం


మధురానగర్‌లో శ్రీనిధి హైస్కూల్‌లో సివిరామన్ జాతీయ వైజ్ఞానిక దినోత్సవంలో పాల్గొన్న డైరెక్టర్ కొల్లి లక్ష్మణ

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త : వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని మధురానగర్ శ్రీనిధి హైస్కూల్‌లో సివిరామన్ జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని బుధ వారం ఘనంగా నిర్వహించారు. ఈవేడుకల్లో ముఖ్య అతిధులు గా సైన్స్ సొసైటీ సెక్రటరీ కెవిరావు, కె.రత్నంలు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల ప్రాజెక్టులను తిలకించారు. వారి మేధాశక్తితో ప్రదర్శించిన పలు అంశాలు ఎంతగానో ఆలోచింపచేశాయి.ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ సుకు మార్, గీత, విమల, రాజేశ్వరి, కోఆర్డినేటర్ సాయిరాం, ఇన్‌చార్జ్ పూర్ణిమ, అనితా రావత్, ఉపాధ్యాయురాలు సుమ, రాధిక, హైమ, భవాని, కల్పన, స్వర్ణ, కృష్ణవేణి, విజయ్, శ్రీనువాస్, రఘు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ముగిసిన మార్కండేయ విగ్రహ ప్రతిష్టా మహోత్సవం

అడ్డగుట్ట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్తః సికింద్రాబాద్ అడ్డగుట్టలో శ్రీ మార్కండేయ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకలు బుదవారం ముగిశాయి. ఈనెల 24 నుంచి 28వరకు వెడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. 1008 శివలింగాలతో భక్తులచే అభిషేకం, కళ్యాణం లాంటి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యాక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు సంతోష్, కార్యాదర్శి రామకృష్ణ, కోశాధికారి రాజేశం, అడ్డగుట్ట పద్మశాలి సంఘం అధ్యక్షుడు లక్ష్మణ్, శ్రీరాములు, తుమ్మల శంకర్, మనోహర్, సత్యనారాయణ, తిరుపతి, బొమ్మ నరేందర్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నాయకుడి పార్థీవ దేహానికి ఎమ్మెల్యే నివాళులు


అనిల్ కుమార్ పార్థీవదేహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే తలసాని

సంజీవరెడ్డి నగర్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : సీనియర్ బిఆర్ ఎస్ పార్టీ నాయకులు, బిజెఆర్ నగర్ 2 ప్రెసిడెంట్ అనిల్ కుమార్ కుటుంబీకులను మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ బుధవారం పరామర్శించారు. అనిల్ కుమార్ మంగళవారం బ్రెన్ స్ట్రోక్‌తో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అమీర్‌పేటలోని వారి నివాసానికి వెళ్ళి అనిల్ కుమార్ పార్థీవదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర ్భంగా అనిల్ కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, సంతోష్, మణి కుమార్, కట్ట బలరాం, కూతురు నరసింహ, శివ, బాస లక్ష్మీ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే కాలేరు శంకుస్థాపన



హైదరాబాద్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : అంబర్‌పేట డివిజన్ బాపునగర్‌లో 26 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా వేయనున్న సిసి రోడ్డు పనులకు అంబర్‌పేట నియోజకవర్గ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్‌గౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం వారు బాపునగర్‌లో పాద యాత్ర నిర్వహించి స్థానికంగా వున్న సమస్యలను ప్రజల నుంచి తెలుసుకున్నారు. అనంతరవ సమస్యలను అధికారులతో చర్చించి వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. అలాగే సిసి రోడ్డు పనులను ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా త్వరగా పూర్తిచేయాలని, పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ దుర్గ, ఎస్ఎఫ్ఎ ఉమేష్, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సిద్దార్థముదిరాజ్, నాయకులు, కార్యకర్తలు, బస్తీ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాల సమస్యలపై సమన్వయ కృషి: చింతల మహేశ్ కుమార్

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : ప్రవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి సమన్వయంగా కృషిచేస్తానని తెలంగాణరికగ్నైజ్డ్ స్కూల్స్‌మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (టెస్మా) కుత్బుల్లాపూర్ అధ్యక్షులు చింతల మహేష్ కుమార్ అన్నారు. అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్న సందర్భంగా ఆయన నూతన కార్యవర్గంతో కలిసి మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. విద్యార్థుల భవిషత్ లక్ష్యంగా అందరినీ సమన్వయపరుస్తూ ప్రభుత్వానికి త్వరలో వినతిపత్రాలను సమర్పించనున్నట్లు చింతల మహేశ్‌కుమార్ వివరించారు. అసోసియేషన్ ప్రధానకార్యదర్శి రవికుమార్ మాట్లాడుతూ సంఘం ఐకమత్యంతో పోరాడితేనే సమస్యల పరిష్కారం త్వరితగతిన సాధ్యమన్నారు. కోశాధికారి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ సంఘంలోని అందరి సలహాలు, సూచనల మేరకు భవిషత్ కార్యాచరణ ప్రణాళికల రూపకల్పన, ఆచరణ వుంటుందని వివరించారు. ఈసందర్భంగా కుత్బుల్లాపూర్ మండల పరిధిలోని వివిధ ప్రైవేట్‌పాఠశాలల యాజమాన్యాలు నూతన కార్యవర్గాన్ని ఘనంగా సత్కరించారు.

**కుత్బుల్లాపూర్‌లో బిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన**

# మెడికల్ కాలేజీని రద్దు నిర్ణయంపై పుణరాలోచించాలి

**సామాజిక కార్యకర్త రవీందర్ ముదిరాజ్**

జీడిమెట్ల, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త : మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్‌లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన మెడికల్ కాలేజీని రద్దు నిర్ణ యంపై పుణరాలోచన చేయాలని సామాజిక కార్యకర్త, పర్యావరణ ప్రేమికుడు రవీందర్ ముదిరాజ్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి పదివేల తొమ్మిది వందల పంతొమ్మిది ఓట్ల మెజార్టీని ఇచ్చి పార్లమెంట్‌కు పంపినది నిజంకాదా అని ప్రశ్నించారు. సుమారు ఆరు లక్షల ఓటర్లు పది లక్షల జనాభా కలిగి 75శాతం బీద కుటుంబాలు దేశంలోని అన్ని రాష్ట్ర ప్రజలు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఈ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఉపాధినిస్తుంది. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్యమంత్రితో చర్చించి మా ప్రాంతానికి మంజూరైన మెడికల్ కాలేజీని ఏర్పాటు చేసే విధంగా తనవంతు బాధ్యతతో కుత్బుల్లాపూర్ ప్రజలకు మేలు చేయగలరని కోరారు.

# కళాకారులను ప్రతి ఒక్కరు ఆదుకోవాలి

**ప్రముఖ పారిశ్రామికవేత్త గందె సుధాకర్**



త్యాగరాయ గానసభలో జరిగిన సభలో పారిశ్రామికవేత్త గందె సుధాకర్‌కు సత్కారం

చిక్కడపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: కళలు, సంస్కృతి రంగానికి చెందిన కళాకారులను ప్రతి ఒక్కరు ఆదరించి ప్రోత్సహిస్తే దేశం అన్ని రంగాల్లో మరింత ఉజ్వల్లంగా పరిఢవిల్లుతుందని ప్రముఖ పారిశ్రామికవేత్త, లెక్సికన్ ఫైనాన్స్ లిమిటెడ్ వ్యవస్థాపకులు గందె సుధాకర్ అన్నారు. బుధవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో శ్రీ వాసవీ లలిత కళాసమితి ట్రస్ట్, అవోపా హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో పద్మశ్రీ ఘంటసాల 50వ వర్ధంతి సందర్భంగా 'అలనాటి ఘంటసాల అలనాటి ఆ 'పాత' మధురాలు' పేరుతో సినీ సంగీత విభావరి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అవోపా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నమ:శివాయ, రవిగుప్త, శ్రీ వాసవీ లలిత కళాసమితి ట్రస్ట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బిజినేపల్లి చక్రపాణి, మాకం బద్రీనాథ్, కోశాధికారి పల్లెర్ల రమేశ్, ట్రస్ట్ సభ్యులు సిహెచ్‌సి.సబ్బారావు, కె.చిదంబరం, డాక్టర్ మారం లక్ష్మయ్య, వి.హరినాథ్, గంధం వేణుగోపాల్, కోటా నాగేశ్వరరావు, కటకం రాజేశ్వరరావు, నీలా శ్రీధర్, అవోపా ఉపాధ్యక్షుడు బైసాని సత్యనారాయణ, ఎస్.సంపత్‌కుమార్, బచ్చు శ్రీనివాస్, ఎన్.సుబ్రహ్మణ్యం, మోహన్‌కుమార్, 'వాపస్' నాటిక డైరెక్టర్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# 'విశ్వనాథ్ విశిష్ట నటనా పురస్కారాల ప్రదానం'

చిక్కడపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: యువకళా వాహిని, తెలుగు భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో, 'సాంస్కృతికబంధు' సారిపల్లి కొండలరావు సారథ్యంలో కళాతపస్వి డాక్టర్ కె.విశ్వనాథ్ జయంతి సందర్భంగా 'విశ్వనాథ్ విశిష్ట నటనా పురస్కారాల ప్రదానం' కార్యక్రమం మార్చి 1న నిర్వహిస్తున్నట్లు నిర్వాహక సంస్థ అధినేత, కళావాచస్పతి లంక లక్ష్మినారాయణ వివరించారు. ఈ పురస్కారాలను ప్రముఖ సినీనటి డబ్బింగ్ జానకీ, ప్రముఖ సినీనటులు హేమసుందర్‌కు ఆ రోజు నగరంలోని రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యే తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్ చేతులమీదుగా అందించడం జరుగుతుందని వివరించారు.

# బధిర వికలాంగులపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలి

**డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ ది డీఫ్ జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్**

చిక్కడపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త: రాష్ట్రంలో బధిర వికలాంగులపై అత్యాచారాలు ఎక్కువగా అత్యాచారాలు జరుగుతున్నాయని, ఈ ఘటనలకు బాధ్యులైన వారిపై చట్టపరంగా శిక్షించాలని డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ ది డీఫ్ జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం బాగ్‌లింగంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంస్థ కోకన్వీనర్‌లు వి.భారతి, కె.వెంకటేశ్ గౌడ్‌తో కలిసి మాట్లాడారు. వికలాంగులను చిన్నచూపు చూస్తున్నారని, మూగ, చెవిటి వాళ్ళను, వారి కుటుంబ సభ్యులను కూడా చులకన చేస్తున్నారని, రాష్ట్రంలోని మహబూబ్‌నగ్ జిల్లాల్లో బధిర వికలాంగుల ఆడపిల్లలపై అత్యాచారాలు ఎక్కువగా నమోదు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

## గిరినగర్‌లో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : నిరుపేద కార్మికవాడలలో ఉచిత వైద్య శిభిరాలు ఎంతగానో తోడ్పడతాయని కార్పొరేటర్ విజయ్‌శేఖర్‌గౌడ్ అన్నారు. బుధవారం గిరినగర్ డెవలప్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో మల్లారెడ్డి మల్టిస్పెషాలిటీ ఆసుపత్రి సేవాట్రస్టు ఆధ్వర్యంలో పల్లె దవాఖాన దర్గా సమీపంలో నిర్వహించిన వైద్య శిభిరానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా హాజరైన వారిని వివిధవైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా చికిత్స, మందుల పంపిణీకి చర్యలు చేపట్టనున్నట్లు వైద్యులు తెలిపారు.

# మౌలాలిలో తల్లి, కొడుకుల మృతి



మృతులు విజయ, శ్రీధర్‌గౌడ్ (పాతచిత్రాలు)

మల్కాజిగిరి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : తల్లి, కొడుకు మరణించిన సంఘటన మల్కాజిగిరి పోలీసుస్టేషన్ పరిధిలోని మౌలాలీ ఈస్ట్ ప్రగతినగర్‌లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం 07.30 గంటలకు డయల్ 100కి కాల్ చేసి ఇద్దరు వ్యక్తులు ఆత్మహత్యకు పాల్పడ్డారని పేర్కొన్నారు. సమాచారం మేరకు పోలీసులు మౌలాలీలోని తూర్పు ప్రగతినగర్ సంఘటనా స్థలానికి చేరుకుని మంచంలో సీలింగ్ ఫ్యాన్‌కు వేలాడుతున్న ఒక మృతదేహాన్ని గుర్తించారు. మృతుడు మేరుగు శ్రీధర్ (48) తండ్రి మెరుగు బిక్షపతి, వాటర్ ప్లాంట్ వ్యాపారం నిర్వహాస్తున్నట్లుగా తెలిపారు. అదే విధంగా మరో గదిలో అతని తల్లి మృతదేహం మెరుగు విజయ (73) బెడ్‌రూమ్‌లో నేలపై పడి ఉందన్నారు. ఫ్యాన్‌కు వేలాడుతున్న కొడుకును చూసిన తల్లి షాక్‌కు గురై నేలపై పడి చనిపోయి ఉండవచ్చని సమాచారం. వీరికి కుటుంబం మధ్య కొన్ని కుటుంబ కలహాలు ఉన్నాయని చనిపోయిన శ్రీధర్ అతని భార్య మధ్య విడాకుల పిటిషన్ కోర్టులో నడుస్తోంది. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా సైన్స్‌డే వేడుకలు

పేట్ బషీరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త: 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సైన్స్ ఫెయిర్‌ను ఏర్పాటు చేయగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల ఆహ్వానం మేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ డెవలప్‌మెంట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, యువనేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కెపి విశాల్‌గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి సైన్స్ పెయిర్‌ను ప్రారంభించారు. పాఠశాలలో సైన్స్ పెయిర్‌తో పాటు విద్యార్థులకు క్విజ్ కాంపిటేషన్, రైటింగ్ కాంపిటేషన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మకల్‌సింగ్, పాఠశాల ఇంచార్జీ హెడ్మాస్టర్ ఖాజాపాషా, ఉపాధ్యాయులు శ్రీరాములు, ఎమ్.అశోక్ కుమార్, టి.అశోక్, వెంకటయ్య, వేణుగోపాల్, సుధాకర్‌రెడ్డి, వర కుమారి, అనిత తదితరులు పాల్గొన్నారు.

# ఎబిసిడి వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం

**మాదిగ దండోరా అధ్యక్షులు దైద శ్యాంసుందర్ మాదిగ**


ప్రెస్‌క్లబ్‌లో అభివాదం చేస్తున్న శ్యాంసుందర్, జానయ్య, యాదగిరి

హైదరాబాద్,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త: ఎబిసిడి వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం జరుగుతుందని తెలంగాణ దండోరా రాష్ట్ర అద్యక్షులు దైద శ్యాంసుందర్‌మాదిగ అన్నారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. ఈసందర్భంగా శ్యాంసుందర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో మాదిగలకు క్రియాశీలక పాత్ర పోషించారని,కానీ మాదిగల జీవితాల్లో ఎలాంటి మార్పులు రాలేదన్నారు. వర్గీకరణ హామీని కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్దితో నెరవేర్చాలన్నారు. కేవలం వర్గీకరణ చేస్తే సరిపోదని ,ప్రాంతాల వారీగా వర్గీకరణ చేయాలని రాష్ట్రంలో దళితులకు సంబంధించిన వందలాది ఎకరాల భూములు అన్యాక్రాంతమయ్యాయని వాటిని రికవరీ చేసి అప్పగించాలన్నారు. ఈసమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి పాలడుగు జానయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ కె.మేజెస్ మాదిగ, సెక్రటరీ జనరల్ దార యాదగిరి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు నిమ్మలగళ్ల అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



తోరుమామిడి గ్రామంలోని ఉర్దూ మీడియం పాఠశాలలో విద్యార్థులు మానవుని ఆహార ప్రక్రియపై వివరిస్తున్న విద్యార్థులు

## తోరుమామిడి పాఠశాలలో సైన్స్ దినోత్సవం

**బంట్వారం,ఫిబ్రవరి 28, ప్రభాతవార్త;** బంట్వారం మండల పరిధిలోని తోరుమామిడి గ్రామంలో ఉర్దూ మీడియం పాఠశాలలో విద్యార్థులు జాతీయ సైన్స్ దినోత్స వాన్ని బుధవారం నాడు నిర్వహించారు. ఇందులో ప్రస్తుతం భారతదేశంలో అవిష్కరించిన నూతన సాంకేతిక పరిజ్ఞానం కూడిన ప్రయోగాలను వారు అవిష్కరించారు.ప్రధానంగా వాతావరణ పరిస్థితులపై ఖగోళ తదితర అంశాలపైన సాటిలైట్ కార్య విధానాలను వివరించారు. నూతన వ్యవసాయ విధానాలను కొత్త అవిష్కరణలుతెలయజేస్తూ విత్తన అభివృద్ధి ప్రయోగాల ద్వారా వివరించారు. అదే విధంగా ఖగోళ శాస్త్రం సంబంధించిన వాతావరణ పరిస్థితులు పున్నమి, అమావాస్య,రాత్రి తదితర ప్రయోగాల ద్వారా అవగాహన కల్పించారు.ఇదే విధంగా జీవశాస్త్రంకు సంబంధించి మానవుని జీవశాస్త్ర ప్రయోగాలు, జీవనక్రియ, శ్వాసకోశ రక్త ప్రసరణ తదితర వాటిపై ప్రయోగాలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తైయ్యబ్ బేగం, హరిపోద్దిన్, శారదా, ఉపాధ్యాయులుతదితరులు పాల్గొన్నారు,

## చేపలు పట్టడానికి వెళ్లి వ్యక్తి మృతి

**యాలాల ఫిబ్రవరి 28,ప్రభాతవార్త :** చేపలు పట్టడానికి వెళ్లిన వ్యక్తి నీటిలో మునిగి శవమై కనిపించిన సంఘటన యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలోని చెన్నారం గ్రామంలో ఆలస్యంగా వెలుగు చూసింది. ఎస్ఐ. శంకర్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి...చెన్నారం గ్రామానికి చెందినబెస్త నర్సిములు(48)ఆదివారం రోజున చేపలు పట్టడానికి వెళ్లాడు.గ్రామ శివారులో ఉండే బావిలో చేపలు పడుతుండగా ప్రమాద వశాత్తు చేపలవల కాలికి చుట్టుకొని నీటిలో మునిగి మృతి చెంది ఉంటాడని భావిస్తున్నారు.మూడు రోజులుగా ఇంటికి రాకపోవడంతో బావిలో వెతకగా బుదవారంశవమై తేలడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు.సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు శవాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం తాండూరు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.కుటీంభికుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శంకర్ తెలిపారు. మృతుని భార్య ఐదేళ్ల క్రితం చనిపోగా,ఇద్దరు పిల్లలున్నారు.

## శాస్త్రీయ దృక్పథంను అలవర్చుకోవాలి

### ప్రధానోపాధ్యాయులు సీఎచ్ వెంకట్‌రత్నం



సీవి రామన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు దృశ్యం

**కోట్‌పల్లి,ఫిబ్రవరి 28, ప్రభాతవార్త;** శాస్త్రీయ దృక్పతాన్ని విద్యార్థి దశ నుండే అలవర్చకోవాలని బార్వాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుసీఎచ్ వెంకట్‌రత్నం అన్నారు. బుధవారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని బార్వాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలునిర్వహించి సర్‌సీవి రామన్ చిత్ర పట్టానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్బంగా అయన మాట్లాడుతూ. సత్యాన్ని తెలుసుకోడానికి నిర్ధారించడానికి విజ్ఞాన శాస్త్రంలో ఏ పద్దతి ఉపయోగిస్తుందో ఆ పద్దతి దైనందిన జీవితంలో ప్రజలంతా ఉపయోగించడమే శాస్త్రీయ దృక్పధాన్ని అలవర్చుకోవడం అన్నారు. సత్యాన్ని తెలుసుకోవడానికి సైన్స్ అనుసరించే పద్దతి ఏమిటి 17వ, శతాబ్దం నుండి అభివృద్ధి చెందిన అధునిక సైన్స్ అనుసరించే పద్దతి అన్నారు. మానవ సమాజాన్ని సామాజిక జీవిగా మనిషిలోని శక్తియుక్తులనూ అర్థం చేసుకోగలుగుతారన్నారు. ప్రజలను అలా తయారు చేయగలిగితే సమాజం పురోగమిస్తుందన్నారు.అలా కాకుండా మూఢాచారాలు, తర్కవిరుద్ద భావజాలాన్ని పట్టుకు వేలాడితే అవి సమాజాన్ని వెనక్కు నడుపుతాయన్నారు. చాలా మంది శాస్త్రీయ దృక్పథాన్ని ప్రచారం చేయడం అనగానే సైన్స్‌ను ప్రచారం చేస్తే చాలు అనుకుంటారన్నారు. కానీ శాస్త్రీయ దృక్పథం అనేది కేవలం సైన్స్‌కు సాధ్యమవుతుందని అయన పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు వేణుగోపాల్, రాంచంద్రయ్య, అనిత,రాజశేఖర్, విజయ, ఫరూక్, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు,

## శివనామస్మరణ పుణ్యకార్యం



జ్యోతిర్లింగ మహాపడిపూజ నిర్వహిస్తున్న గురుస్వామి కమ్మరి భూపాలచారి

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 28,(ప్రభాతవార్త):** శివనామస్మరణ ఎంతో పుణ్యకార్యమని గురుస్వామి కమ్మరి భూపాలచారి అన్నారు. బుదవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని కాస్లాబాద్ గ్రామంలో జ్యోతిర్లింగ మహాపడిపూజ, జ్యోతిర్ముడి కార్యమ్రాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివభక్తులు చేసిన భజనలు, కీర్తనలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. శివనామస్మరణ చేసేవారు సకల సంతోషాలతో ఉంటారని అన్నారు. వారి కష్టాలు తొలగిపోయి సుఖసంతోషాలతో మెలుగుతారని ఆయన అన్నారు.యాదయ్య, నర్సిం హులు, రాధకృష్ణ, అంజి, హరీష్, బుగ్గయ్య, సాయి, పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు

**మేడ్చల్, ఫిబ్రవరి 28. ప్రభాతవార్త :** ఇంటర్మీడియట్ పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయి. విద్యార్థులు సమయానికి ముందే పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకుని పరీక్షకు హాజర య్యారు. కేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ పరీక్షల సం దర్భంగా మేడ్చల్ పట్టణంలో ఏర్పాటు చేసిన 6 పరీక్ష కేంద్రాల్లో మొ దటి రోజు బుధవారం 1903 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 71 మంది గైర్హాజరు అయినట్లు నిర్వహణ అధికారులు తెలిపారు.



మేడ్చల్‌లోని పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులు

# కాలం చెల్లిన బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీకీ అవసరమా?

**-కరణం,సిద్రాలలు కాంగ్రెస్‌లో చేరడంపై నేతల అసంతృప్తి**

**-అధికార పార్టీ అండదండలు లేకుండా పొద్దుగడవని నేతలంటూ ఫైర్**



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న యాలాల కాంగ్రెస్ నేతలు

**యాలాల ఫిబ్రవరి 28,ప్రభాతవార్త :** కాలం చెల్లిన (ఔట్ డేటెడ్) బిఆర్ఎస్ నాయ కులు కరణం పురుషోత్తంరావు,సిద్రాల శ్రీనివాస్‌లు కాంగ్రెస్‌లో చేరడాన్ని యాలా ల మండల కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా వ్యతిరేకించి నిరసన వ్యక్తం చేశారు. బుదవారం మండల కేంద్రంలోని బాకారం శ్రీ హనుమాన్ దేవాలయ ఆవరణలో పిఏసిఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి,సీ నియర్ నాయకులు చెన్నారం అనీల్‌కుమార్,మల్లయ్య, కోల్కుంద హన్మంతు, గురురాజ్ జోషీ,అక్బర్‌బాబా, మంగళిమల్లయ్య, నాగయ్య,మహిపా ల్‌యాదవ్, మైనుతో పాటు కార్యకర్తలు మీడియా సమావేశంనిర్వహించి కరణం,సిద్రాలల రాజకీయ మనుగడ తీరుపై ఫైర్ అయ్యారు.చేవెళ్లలో జరిగిన కాంగ్రెస్ పార్టీ జన జాతర మహాసభలో యాలాల మండలానికి చెందిన వీరిద్దరు సిఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్న విషయంపై నేతలు గుర్రుమన్నారు. రెండు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మనోహ ర్‌రెడ్డి ఓటమికి అహోరాత్రులు కష్టపడ్డ కరణం పురుషోత్తంరావు ,సిద్రాల శ్రీని వాస్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరడం సిగ్గుచేటని వారు మండిపడ్డారు. స్థానిక కాంగ్రెస్ నేతలకు, ఎమ్మెల్యేకు కూడా సమాచారం లేకుండా ఈ ఔట్ డేటెడ్ నేతలు కాంగ్రెస్ తీర్థంపుచ్చుకున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.మండల ప్రజలు వీరి నాయకత్వాన్ని ఛీదరించుకుంటున్నారని,అందుకు గత ఎన్నికల్లో మహేందర్‌రెడ్డి, తాజాగా రోహిత్‌రెడ్డిలు ఓటమి పాలవ్వడం అందుకు నిదర్శనమని వారు ఆరో పించారు. ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డికి బినామీ అని బద్నాం చేసే నాయకులు ఖబర్ధార్ అంటూ వారు హెచ్చరించారు. ఎమ్మెల్యే మచ్చలేని నాయ కుడని ఆయన నాయకత్వంలో పనిచేయడానికి తాముసిద్ధంగా ఉన్నామని వారు ముక్త కంఠంతో పేర్కొన్నారు.కాంగ్రెస్‌లో ఉన్న నాయకులే చాలని ఈ ఇద్దరు కాంగ్రెస్‌లో చేరడంతో రానున్న ఎంపి ఎన్నికల్లో యాలాల మండలం నుంచి కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ మాట ఎలా ఉన్నా.... సుమారు నాలుగు వేల వరకు మెజార్టీ తక్కువగా వచ్చే అవకాశంఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఎమ్మెల్యే, పార్టీ అధిష్టానం ఎవ్వరికి పని చేయమన్నా పని చేసి యాలాలమండలం నుంచి భారీ మెజార్టీ అందివ్వడానికి సిద్దంగా ఉన్నామ న్నారు. ఆ ఇద్దరి నేతల ఆధిపత్యం సహించేదిలేదన్నారు.ఇదే విషయమై త్వరలో ఎమ్మెల్యే దృష్టికి కూడా తీసుకెళ్తామన్నారు.పార్టీలో కష్టపడి పనిచేసిన నాయకుల కు, కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు.కొత్తగా వచ్చిన వారి స్థానం వారిదేనని ఏ ఒక్కరూ అధైర్య పడవద్దని, మనోహ ర్‌రెడ్డి విజయానికి కష్టపడి పనిచేసిన నాయకులకు, కార్యకర్తలకు తగిన గుర్తింపుఉంటుందని సురేంద ర్‌రెడ్డి, నర్సిరెడ్డి, గురురాజ్‌జోషీలు భరోసా కల్పించారు. అధికార పార్టీ అండదండలు లేకుండా పట్టుమని మూడు మాసాలు కూడాగడపని ఈ నేతలతో కాంగ్రెస్‌కు నష్ట మే గాని లాభం లేదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీనాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అమ్మవార్ల ఆలయ గోపురం నిర్మాణానికి ప్రత్యేక పూజలు చేస్తున్న గ్రామస్థులు

## శరవేగంగా అమ్మవార్ల ఆలయ పునర్‌నిర్మాణాలు

**కొత్తూర్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** గ్రామ దేవతల ఆలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్‌యాదవ్ అన్నారు. కొత్తూర్ పురపాలికలో గ్రామ పెద్దల సమక్షంలో గ్రామస్థుల సహకారంతో గ్రామదేవతల ఆలయాలు పునర్నిర్మాణం చేపట్టారు. బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో మైసమ్మ ఆలయ గోపురం నిర్మాణంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గోపురం నిర్మాణం చేపట్టారు. అనంతరం గ్రామ పెద్దలు మాట్లాడుతూ.... కొత్తూర్ పురపాలికలో పునర్‌నిర్మాణం చేపట్టిన గ్రామదేవతల ఆలయాలలో ముఖ్యమైన ఘట్టం గోపురం నిర్మాణం ఈ నిర్మాణానికి సంప్రదాయబద్దంగా పూజలు నిర్వహించి గోపురం నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. అదేవిధంగా గ్రామ దేవతల ఆలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరు తమ విధిగా పాలుపంచుకుని గ్రామదేవతల ఆశీస్సులకు పాత్రులు కాగాలరన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ డోలి రవి, గ్రామపెద్దలు వేణుగోపాల్‌గౌడ్, సదానందంగౌడ్, బి.యాదయ్య,నాగరాజుచారి, జె. కృష్ణయ్య, జె.విజయ్‌గౌడ్, విష్ణుచారి, జె.శివ, శ్రీనివాస్‌రెడ్డి, బి.కృష్ణ, ఆంజనేయులు, శ్రీనివాస్‌చారి, రవినాయక్, రాఘవేందర్‌యాదవ్, జె.జంగయ్య, సిద్దుమాస్టర్, చిన్నారెడ్డి, ప్రవీణ్, లక్ష్మణ , గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

**షాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :**

గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి అన్నారు. బుధవారం షాబాద్ మండల పరిధిలోని తిర్మలాపూర్ గ్రామంలో పట్నం మహేందర్‌రెడ్డి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. పేదలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన 86మంది ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ.... పేద ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించేందుకు కార్పోరేట్ ఆసుపత్రులు తమవంతు సహకారం అందించేందుకు కృషి చేయాలన్నారు. మన శరీరంలోని అన్ని అవయవాలను జాగ్రత్తగా కాపాడుకున్నప్పుడే ఆరోగ్యంగా ఎక్కువ కాలం జీవిస్తామన్నారు. మానవ సేవయే మాధవసేవగా భావించి స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు వీలైనంత మేరకు ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలన్నారు. పట్నం మహేందర్‌రెడ్డి ఆసుపత్రి ఆధ్వర్యంలో శిబిరం ఏర్పాటు చేసినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి అవకాశాలు గ్రామీణ ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్లు విజయలక్ష్మి, వైష్ణవి, శ్రీకాంత్, భార్గవి, సబిత, సత్య, రఘువరణ్, షేక్‌ఫవాజ్, గ్రామస్థులు ఉన్నారు.

## జ్యోతిరావుపూలే విగ్రహ నిర్మాణానికి ఆర్థిక సాయం

**కడ్తాల్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** మండలంలోని సరికొండ గ్రామ పంచాయతీ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేయబోతున్న మహాత్మా జ్యోతిరావుపూలే విగ్రహ నిర్మాణానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు రూ. 10,116లు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ ఆర్థిక సహాయాన్ని ట్రస్టు చైర్మన్, కడ్తాల్ జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్ చేతుల మీదుగా విగ్రహ నిర్మాణ కమిటి సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా జడ్పీటిసి మాట్లాడుతూ సరికొండ గ్రామ పంచాయతీలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహన్ని ఏర్పాటు చేస్తున్నందుకు కమిటి సభ్యులను అభినందించారు. రానున్న తరాలకు జ్యోతిరావు పూలే ప్రాధాన్యతను తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో జంగయ్య, యాదయ్య, దర్గయ్య, శ్రీను, మహెందర్, శ్రీశైలం, వేణు, శివ నాయకులు పాల్గొన్నారు.



జ్యోతిరావుపూలే విగ్రహ నిర్మాణానికి ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం



చెక్కును అందజేస్తున్న రాము, రవీందర్‌రెడ్డి

## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**షాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** విద్యార్థులు పట్టుదల, కష్టపడి చదివితే పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధిస్తారని బీజేవైఎం స్వచ్ఛభారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, బీజేపీ సీనియర్ నాయకుడు రవీందర్‌రెడ్డిలు అన్నారు. చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతియేటా అందించే నగదు పారితోషకాల ను బుధవారం మండల పరిధిలోని సర్దార్‌నగర్, పోతుగల్, తాళ్లపల్లి, హైతా బాద్, మన్మర్రి గ్రామాల్లో 10వ తరగతి చదువుతున్న పాఠశాలకు ఒకరికి చొప్పున రూ.2వేల500 చెక్కును విద్యార్థులకు అందజేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ....ప్రతి సంవత్సరం మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పుట్టినరోజు సందర్బంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉన్నత స్థాయికి ఎదుగుతారన్నారు. చదువుతోనే సమాజంలో గుర్తింపు, గౌరవం పొందుతారన్నారు. బాగా కష్టపడి చదివి కుటుంబా లకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. ఈకార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి మహేందర్, కిసాన్‌మోర్చా మండల అధ్యక్షులు రవిగౌడ్, బీజేవై ఎం మండల అధ్యక్షుడు మహేష్, నాయకులు ఉపేందర్, రవి, ప్రశాంత్, రఘు, రాములు, బిక్షపతి, లింగం, కిరణ్ తదితరులు ఉన్నారు.

## శాస్త్రసాంకేతిక రంగాల్లో విజ్ఞానం పెంపొందించుకోవాలి



సైన్స్ ఫెయిర్‌లో పాల్గొన్న ఉపాధ్యాయులు

**షాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** మారుతున్న కాలానికి అనుగుణంగా శాస్త్ర సాంకేతిక రంగాల్లో విజ్ఞానం పెంపొందించుకోవాలని, విజ్ఞాన ప్రదర్శనతోనే విద్యార్థుల్లో మేధోశక్తిని పెంచవచ్చని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింలు అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని షాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో వైజ్ఞానిక మేళను నిర్వహించారు. ఈసందర్బంగా పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచణ, క్విజ్, డ్రాయింగ్, ఉపన్యాస పోటీలతో పాటు వైజ్ఞానికమేళను నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ....విజ్ఞాన ప్రదర్శనలతోనే విదార్యర్థుల మేథస్సు పెంపొందుతుందన్నారు. విద్యార్థులు చేసిన వివిధ సైన్స్ ప్రయోగాలను పరిశీలించి వాటి ఉపయోగాలను విద్యార్థలను అడిగి తెలుసుకున్నారు. అలాగే మాంటిసోరి ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయుడు సుధాకర్‌రెడ్డి తెలిపారు. అనంతరం గెలుపొందిన విద్యా ర్థులకు బహుమతులు అందజేశారు.సీనియర్ ఉపాధ్యాయులు డేవిడ్‌రెడ్డి, విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయులు రాంచెందర్, వసుంధర, నరిసింలు, బాల కృష్ణ, నిర్మల, సరోజ, రాధ, ఆంజనేయులు, కేధరనాథ్,మల్లిఖార్జున్, ప్రభాక ర్‌రెడ్డి, రుక్మిణి, ఏడబ్ల్యూఎస్ శిక్షకులు నాగసాయి తదితరులు ఉన్నారు.

## అరబిందోలో అలరించిన స్వపరి పాలన దినోత్సవం

**ఆమనగల్లు, ఫిబ్రవరి28, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలోని అరబిందో హైస్కూల్ విద్యార్థులు బుధవారం స్వపరి పాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు భోధించారు. సంప్రదాయ దుస్తులతో ముస్తాబై పాఠశాలకు హాజరైన ఒకరోజు ఉపాధ్యాయుల బృందం చూపరులను విశేషంగా ఆకట్టుకు న్నారు. పాఠశాల అకాడమిక్ అడ్వయిజర్ నల్లబోలు సుధీర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వర్కాల రమణారెడ్డిల పర్యవేక్షణలో విద్యార్థులు స్వయంపాలన నిర్వహించారు. కలెక్టర్ పాత్రలో దీక్షిత, జాయింట్ కలెక్టర్ నిహారిక, అడిషినల్ కలెక్టర్ శ్వేత, డీఈఓ శ్వేత, డిప్యూటీ డీఈఓ ప్రసన్న, విద్యాశాఖ మంత్రి శ్రీజ, హారిక, ప్రిన్సిపల్ ఆధ్య, సాగరిక, వైస్ ప్రిన్సిపాల్ ఆదిత్య, శృతిలు పోషించి ఆకట్టుకున్నారు. పాఠశాల ఆవరణలో జరిగిన ముగింపు సమావేశంలో సుధీర్‌రెడ్డి, వర్కాల రమణారెడ్డిలు విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించాలని సూచించారు. అనంతరం ప్రతిభ చాటిన ఒకరోజు ఉపాధ్యాయ బృందానికి బహుమతులు అందజేశారు.



ఒకరోజు ఉపాధ్యాయ బృందంతో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం



సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన ఉమా నాగరాజు

## వార్డు అభివృద్ధికి కృషి : కౌన్సిలర్

**మేడ్చల్, ఫిబ్రవరి 28. ప్రభాతవార్త :** వార్డును అన్ని విదాల అభివృద్ది చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నానని మేడ్చల్ మున్సిపాలిటిలోని 16వ వార్డు కౌన్సిలర్ ఉమా నాగరాజు అన్నారు. మున్సిపాలిటిలోని 16వ వార్డు పరిధి రాఘవేంద్రనగర్ కాలనీలో రూ. 4 లక్షల నిధులతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధ వారం ఆ వార్డు కౌన్సిలర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డులోని సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారానికి ఎమ్మెల్యే మల్లారెడ్డి, మున్సిపల్ చైర్మన్ దీపికా నర్సింహారెడ్డి సహకారంతో పాటుపడుతున్నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు వీరాచారి, సాయికుమార్, మహేందర్, చంద న్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**మేడ్చల్, ఫిబ్రవరి 28. ప్రభాతవార్త :** గుర్తు తెలియని వాహనం డీ కొట్టిన ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డి జిల్లా, దోమకొండకు చెందిన వెంకటలక్ష్మీ (55) మేడ్చల్ పట్టణంలో నివాసముంటూ మండలంలోని కండ్లకోయలో గల సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో స్వీపర్‌గా పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నది. బుధవారం ఉదయం కళాశాలకు ఆమె కొడుకు కరుణాకర్‌తో ద్విచక్ర వాహనంపై సుతారిగూడ మీదుగా కళాశాలకు వెళుతుండగా కళాశాల సమీపంలోని ఓ సర్వీస్ రోడ్డు గుర్తు తెలియని వాహనం వెళుతుండగా వెనుక నుండి గుర్తు తెలియని వాహనం డీ కొట్టింది. దీంతో కిందపడిన ఆమె పై అదే లారీ వెళ్లడంతో వెంకటలక్ష్మీ అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహన్ని మార్చురీకి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

**మేడ్చల్, ఫిబ్రవరి 28. ప్రభాతవార్త :** బాల్య వివాహం కోసం ఏర్పాటు చేసుకున్న నిశ్చితార్థాన్ని పోలీసులు అడ్డుకుని పెండ్లి కాకుండ నిలిపివేశారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ మండలంలోని రావల్‌కోల్ గ్రామానికి చెందిన ఓ కుటుంబం తమ మైనర్ బాలికకు పెండ్లి కుదిర్చి బుధవారం నిశ్చితార్థం ఏర్పాటు చేశారు. ఈ విషయంపై స్థానికుల ద్వారా ఫిర్యాదుఅందుకున్న చైల్డ్ వెల్ఫేర్ బృందం సభ్యులు, పోలీసులు గ్రామానికి చేరుకుని నిశ్చితార్థాన్ని అడ్డుకున్నారు. అనంతరం తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ అందజేసి మైనర్ బాలికకు పెండ్లి చేయడం చట్టరీత్యా నేరమని, మైనర్ పూర్తయ్యేవరకు ఆమెకు పెండ్లి చేయకూడదని తల్లి దండ్రులు, కుటుంబ సభ్యులకు వివరించారు. ఆమెకు పెండ్లీడు వచ్చిన తర్వాతనే పెండ్లి చేయాలని వారికి నచ్చజెప్పి, అండర్ టేకింగ్ పత్రంపై సంతకం చేయించారు.

## పాఠశాలల్లో వైజ్ఞానిక ప్రదర్శనలు



మేడ్చల్ మండలంలోని పూడూర్ గ్రామ పాఠశాలలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈవో వసంత

**మేడ్చల్, ఫిబ్రవరి 28. ప్రభాతవార్త :** నేషనల్ సైన్స్ దినోత్సవాన్ని మేడ్చల్ మండలంలోని పాఠశాలల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, మండలంలోని పూడూర్ గ్రామ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు పలు ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎంఈఓ వసంత, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధీ హామీచట్టానికి నిధులు పెంచాలి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అంజయ్య



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న అంజయ్య

**యాచారం ఫిబ్రవరి28,ప్రభాతవార్త :** ఉపాధి హామిచట్టానికి నిధులు పెంచి ఉన్న అవకాశాలు కల్పించాలని పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అంజయ్య డిమాండ్ చేశారు.బుధవారం యాచారం మండల పరిధిలోని మాల్ గ్రామంలో ఉపాధి కూలీలు పని చేస్తున్న దగ్గరికి వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టానికి నిధులు భారీగా తగ్గించింది.ఫలితంగా కూలీలకు డబ్బులు సకాలంలో రక ఇబ్బంది పడుతున్నారు.ఉపాధి హామీ పథకంలో అనేక మార్పులు తెచ్చి కూలీలకు ఉపాధిని దూరం చేసే కుట్రలు చేస్తున్నదని బిజెపి ఉపాధి హామీ చట్టానికి నిధులు పెంచి పకడ్బందీగా అమలు చేయాలని పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు నీడ నీళ్ల మేడికల్ కిట్లు అందుబాటులో ఉండాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎవిఎడబ్ల్యు మండల నాయకులు ఇందిరమ్మ,యాదయ్య, ఎట్టమ్మ, జంగమ్మ, యాదమ్మ,ఈశ్వరమ్మ, కమలమ్మ,అండాలు రాములు,రోశయ్య,లలిత రమణ,తదితరులు పాల్గొన్నారు.

## మోసం చేసిన వ్యక్తి రిమాండ్

### -ఏడుగురి నుంచి రూ. 5లక్షల 40వేల వసూలు

**రామచంద్రాపురం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** ఉద్యోగాలు ఇప్పిస్తానని డబ్బులు తీసుకుని ఫేక్ డాక్యూమెంట్ చూపించి మోసం చేసిన వ్యక్తికి రిమాండ్‌కు తరలించిన సంఘటనకు సంబంధించి రామచంద్రాపురం పోలీ సుల కథనం ప్రకారం... బహెచ్‌ఈఎల్‌లో విధులు నిర్వహించే సత్యసీల్ కర్మాగారంలో ఉద్యోగాలు ఇప్పిస్తానంటే 7గురు వ్యక్తుల నుంచి 5లక్షల 40వేల రూపాయలను వసూలు చేసి ఉద్యోగాలు ఇప్పించకుండా మోసం చేయడంతో మల్లన్నగారి విఠల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన రామచంద్రాపురం పోలీసులు సత్యసీల్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించి కేసు ను దర్యాప్తు చేస్తున్నట్లు రామచంద్రాపురం పోలీసులు పేర్కొన్నారు.



తక్కలపల్లి గేటు వద్ద ప్రమాదం అంచున బ్రిడ్జి

## ప్రమాదకరంగా బ్రిడ్జి సైడ్ వాల్

**మరమ్మత్తుల చేయాలని ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు**

**యాచారం ఫిబ్రవరి28,ప్రభాతవార్త :** నాగార్జునసాగర్ రహదారిపై నిత్యం కొన్ని లక్షల మంది ప్రయాణికులు ప్రయాణాలు సాగిస్తుంటారు. అత్యంత రద్దీగా ఉండే రహదారి బ్రిడ్జి సైడ్ వాల్ కూలిపోయి సంవత్సర కాలం కావస్తున్న అధికారులు అటు వైపు కన్నెత్తి చూడడం లేదు.మండల పరిధిలోని తక్కళ్లపల్లి గేట్ బ్రిడ్జి సైడ్వాల్ కూలిపోయి ప్రమాదకరంగా మారడంతో ఈ రహదారిపైన వచ్చిపోయే ప్రయాణికులు నిత్యం ప్రమాదం అంచునా ప్రయాణాలు సాగిస్తున్నారు. ప్రమాదకరంగా మారిన బ్రిడ్జి సైడ్ వాల్కు మరమ్మత్తులు చేయాలని ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన ఆర్అండ్బి అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రాణాలు పోతే కానీ మరమ్మత్తులు చేయరా అని ప్రశ్నిస్తున్నారు.సైడ్ వాల్ కూలిపోయిన చోట నుండి పట్టు తప్పి వాహనాలు కింద పడితే దాని తీవ్రత పెద్ద మొత్తంలో ఉంటుందని ఇప్పటికైనా అధికారులు నిద్రమత్తును వీడి బ్రిడ్జి సైడ్వాల్కు మరమ్మత్తులు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## కొంగరకలన్లో నిరసన

**ఆదిభట్ల ఫిబ్రవరి28,ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని కొంగరకలన్ గ్రామం వద్ద ఉన్న రంగారెడ్డి జిల్లా ఇంటిగ్రేటెడ్ కార్యాలయం ఎదుట తమ సమస్యలను పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు.గ్రామ పంచాయతీ సిబ్బందికి ఐదు నెలల నుంచి జీతాలు సరిగా లేవని కావున త్వరగా తమ వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని తెలిపారు.అలాగే తమకు 5లక్షల రూపాయల భీమాను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే న్యాయపరమైన తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పట్టించుకొని అమలు చేయాలని కోరారు.ఇది ఇలాగే కొనసాగితే నిరసన దీక్ష కఠినంగా ఉంటుందని ప్రభుత్వానికి అధ్యక్షుడైన పాండు హెచ్చరించారు.

## గ్రామాల్లో నీటిఎద్దడి,విద్యుత్తు సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**పూడూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** వేసవికాలం సందర్భంగా రానున్న రోజుల్లో గ్రామాల్లో నీటిఎద్దడి,విద్యుత్తు సమస్యలు తలెత్తకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలని మండల ప్రజాపరిషత్తు అధ్యక్షుడు పూడుగుర్తి మల్లేశం పేర్కొన్నారు.బుధవారం పూడూరు మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపిపి మల్లేశం అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చేరోజుల్లో వేసవిని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు మంచినీటి సమస్య తలెత్త కుండా ప్రత్యేక అధికారులు,పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.పిఎం కిసాన్కోసం ప్రతిఒక్కరైతు ఇకెవైసి తప్పకుండా చేయించుకోవాలని,లేనిపక్షంలో డబ్బులురైతుల ఖాతాల్లో పడే అవకాశంలేదని వివరించారు.పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్రెడ్డి మండల అభివృద్ధికి చాలా కృషిచేశారని,అదేవిధంగా ప్రస్తుత ఎమ్మెల్యే టి రాంమోహన్రెడ్డికూడా మండలానికి అధిక నిధులు వెచ్చించి మండల అభివృద్ధికి సహకరిస్తారని ఆశిస్తున్నామని వివరించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ సందర్భంగా మండల పరిషత్తు సర్వసభ్య సమావేశంలో సభ ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలకు తీర్మాణాలు చేయలేదు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు మహిపాల్రెడ్డి, జడ్పీటీసి మేఘమాల,పిఎసిఎస్ చైర్మన్ సతీష్రెడ్డి, ఎంపిటిసిలు సురేందర్,నాగమణి, ఆరీఫ్,యాదమ్మ, ఎంపిడిఓ పాండు,డిప్యూటి తహశీల్దారు మోహన్,పలువురు ప్రత్యేక అధికారులు,పంచాయతీ కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

## పరిగి ఆర్టీసి డిపో మేనేజర్కు వినతి పత్రం



**పూడూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** ఇంటర్మీడియట్ విద్యార్థుల సౌకర్యార్థం పూడూరు మండలం పరిధిలోని రాకంచెర్ల గ్రామంలో ఉదయం 8గంటలకు ఆర్టీసి బస్సు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తిర్మలాపూర్ మాజీ సర్పంచ్,జిల్లా కాంగ్రెస్పార్టీ ప్రధాన కార్యదర్శి పెంటయ్య విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు బుధవారం పరిగి ఆర్టీసి డిపో మేనేజర్ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఇంటర్మీడియట్ పరీక్షలు ఉన్నందువల్ల మండల పరిధిలోని సోమన్గుర్తి,రాకంచెర్ల, దేవనోనిగూడ,తిర్మలాపూర్,కెరవెళ్లి,రంగాపూర్ తదితర గ్రామాలకు చెందిన విద్యార్థులకు సమయానుకూలంగా బస్సులులేక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు,విద్యార్థుల సౌకర్యార్థం ఉదయం 7గం.40 నిమిషాలకు పరిగి డిపోనుండి బస్సు బయలుదేరాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న వ్యక్తులపై కేసునమోదు

**పూడూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** పేకాట ఆడుతున్న వ్యక్తులపై కేసు నమోదుచేసిన సంఘటన పూడూరు మండలంలో చోటుచేసుకుంది, చెన్గోముల్ ఎస్ఐ మధుసూదన్రెడ్డి కథనం ప్రకారం పూడూరు మండలకేంద్రం సమీపంలోని ఓ వ్యవసాయక్షేత్రంలో మంగళవారం రాత్రి కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో స్పెషల్పార్టీతో కలిసి చెన్గోముల్ పోలీసులు సదరు వ్యవసాయక్షేత్రంపై దాడి చేశారని తెలిపారు.అక్కడ పేకాట ఆడుతున్న 10మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని,వారివద్ద నుండి రూ. 50వేల 9వందల రూపాయల నగదుతోపాటు 10సెల్ఫోన్లు, మూడు కార్లను స్వాదీనం చేసుకున్నామన్నారు.

## చెరుకు రైతులకు బకాయిల చెల్లింపు

**జహీరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** మండలంలోని ట్రైడెంట్ చక్కెర కర్మాగారం చెరుకు రైతులకు తీపి కబురు వినిపించింది. చెరుకు రైతుల బకాయి బిల్లుల కోసం ప్రభుత్వం కర్మాగారాన్ని వేలం వేసేందుకు కర్మాగారానికి నోటీసు పంపడంతో మేల్కొన్న యాజమాన్యం బిల్లులు చెల్లించేందుకు ముందుకు వచ్చింది. కర్మాగారానికి గత ఏడాది తోలని చెరుకు బిల్లులు రైతులు ఖాతాల్లో జమచేస్తున్నట్లు కర్మాగార డైరెక్టర్ ఖిజర్ యాపై పేర్కొన్నారు. జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సమక్షంలో రైతులకు చెల్లించాల్సిన 7.38 కోట్ల రూపాయల బకాయి బిల్లులకు గాను 5 కోట్ల రూపాయలను 1973 మంది రైతులకు చెల్లిస్తున్నట్లు, మిగతా 2.38 కోట్ల రూపాయలను త్వరలోనే చెల్లిస్తామని డైరెక్టర్ ఖిజర్ యాపై తెలిపారు.

### 4500 అడుగుల ఎత్తులో డెలివరీ

ఎగువ హిమాలయాల్లో సముద్రమట్టానికి 4500 అడుగుల ఎత్తులో గజోలిలోని మహర్షి ఆశ్రమానికి డెలివరీ చేసిన మొదటి ఏకైక ఇకామర్స్ కంపెనీగా అమెజాన్.ఇన్ అవతరించింది. ఇది భారతదేశంలోని ఏ ప్రాంతం నుంచైనా అభ్యాసకులు వస్తువులను ఆర్డర్ చేయగల అవకాశాల ప్రపంచాన్ని తెరవడంతో వారు తమ ఇంటి వద్దే సరుకులను అందుకున్నారు.

# పెద్దాయనకు ఎమ్మెల్సీ ఇస్తే బాగుంటుంది...

- షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పై
- అభిమానులు, కార్యకర్తల అభిప్రాయం...
- ఈ విషయం గత రెండు రోజులుగా సోషల్మీడియాలో చక్కర్లు



మాజీ సీఎం కేసీఆర్తో మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్. (పాతచిత్రం)

**షాద్నగర్, ఫిబ్రవరి 28, (ప్రభాతవార్త) :** సౌమ్యుడు, ఆదర్శ ప్రాయుడైన షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్కు పాలమూరు ఎమ్మెల్సీ ఇస్తే బాగుటుందని నియోజకవర్గ వ్యాప్తంగా ఆయన అభిమానులు, పార్టీ కార్యకర్తలు కోరుకుంటున్నారు.

**సోషల్ మీడియాలో ఫుల్ చక్కర్లు...**

గత రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసిన మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తన మంచితనంతో ఎంతో మంది అభిమానులను, కార్యకర్తలను సంపాదించుకున్నారు. ఆయన ఈ పర్యాయం పదవిలో లేకపోవడంతో ఆయన అభిమానులు, కార్యకర్తలు ఒకింత నిరాశ చెందుతున్నారు. అందులోభాగంగానే పాలమూరు ఎమ్మెల్సీగా మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ను తీసుకోవాలని గత రెండు రోజులుగా సోషల్మీడియా వేదికగా అభిమానులు, కార్యకర్తలు ప్రత్యేకంగా తెలియజేస్తూ తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు.

**ఇదీ అంజయ్యయాదవ్ రాజకీయ చరిత్ర...**

మాజీ ఎమ్మెల్యే ఎల్లనమోని అంజయ్యయాదవ్ మొదట్లో పోలీస్పటేల్గా పనిచేసి ఎంతో మందికి తన వంతు సహాయ సహకారాలు అందజేశారు. అనంతరం రాజకీయాల్లోకి వచ్చిన ఆయన కేశంపేట జడ్పీటీసీగా గెలుపొంది ప్రజలకు మరింత చేరువయ్యారు. ఇదే సమయంలో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం కోసం కేసీఆర్ పార్టీ స్థాపిస్తే ఆయన వెనుకే నడుస్తూ ఇక్కడి ప్రాంతంలో తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతం చేసి కేసీఆర్ మెప్పు పొందారు. అనంతరం 2009లో వచ్చిన అసెంబ్లీ ఎన్నికల్లో మొదటి సారి ఎమ్మెల్యేగా పోటీ చేసి పరాజయం పాలయ్యారు. అయిన బీఆర్ఎస్ పార్టీ అధినేత వద్ద మంచి పేరు ఉండటంతో మళ్లీ అంజయ్యయాదవ్పై నమ్మకంతో 2014 ఎన్నికల్లో అవకాశం కల్పించారు. ఈ సారి ఆయన నమ్మకం ఒమ్ము కాకుండా గెలిచి మొదటి సారి అసెంబ్లీలో అడుగు పెట్టారు. ఇదే ఊపులో మూడో సారి సహితం నియోజకవర్గం నుంచి పోటీ చేసి 2018లో రెండవ సారి విజయ భావుట ఎగరవేశారు. ఇక నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీని మరింత పటిష్టం చేశారు. అనంతరం జరిగిన 2023 ఎన్నికల్లో స్వల్ప తేడాతో పరాజయం అయ్యారు. గత మూడు నెలలుగా ప్రజల మధ్యనే ఉంటూ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు భరోసా ఇస్తూ పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకుపోతున్నారు.

**అధిష్టానం నిర్ణయం ఎలా ఉంటుందో...**

సన్నిహితంగా సౌమ్యుడైన మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్కు ఆప్తమిత్రుడు. ఇలాంటి ఆప్తమిత్రుడికి పాలమూరు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని ఆయన అభిమానులు, కార్యకర్తలు సోషల్ మీడియా వేదికగా పెద్ద ఎత్తున కోరుతున్నారు. ఎల్లప్పుడు ప్రజల మధ్యే ఉండే ఇలాంటి నాయకుడికి పదవీ ఇస్తే అందరికీ మంచి చేస్తారని ఆయన అభిమానులు, కార్యకర్తలు పెద్దఎత్తున తమ అభిప్రాయాలను తెలియజేస్తున్నారు. మరి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో, ఎవరికీ కట్టబెడుతారో వేచి చూడాలి.

## నర్సరీ స్థలాన్ని కాపాడాలని కౌన్సిలర్ వినతి

**ఘట్కేసర్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** ఘట్కేసర్ మున్సిపల్ 10వ వార్డులోని పట్టణ నర్సరీ స్థలాన్ని ప్రైవేటు వ్యక్తుల నుంచి కాపాడాలని కౌన్సిలర్ బర్ల శశికళ దేవేందర్ బుధవారం మున్సిపల్ కమీషనర్ సాబేర్అలీకి వినతిపత్రం అందజేశారు. ప్రైమ్లాండ్ వెంచర్లో 2020 సెప్టెంబర్ 21న అప్పటి కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి, మున్సిపల్ పాలకవర్గం కొబ్బరికాయలు కొటి నర్సరీకి శిలాఫలకం వేసి ఏర్పాటు చేశారు. 9,560 గజాల స్థలంలో రూ.23 లక్షల ఎల్ఆర్ఎస్ నిధులు కేటాయించి నర్సరీని అభివృద్ధి చేశారని తెలిపారు. గత మూడున్నర సంవత్సరాలుగా నర్సరీలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది మొక్కలు పెంచుతూ కాలనీలకు సరఫరా చేయగా మొక్కలు నాటారని పేర్కొన్నారు. ఈనర్సరీని నుంచి కందకట్ల మాధవరెడ్డి ఏలాంటి అనుమతి లేకుండా మొక్కలను, బోర్డును తొలగించారని తెలిపారు. గత కమీషనర్ వసంత ప్రైమ్లాండ్ వెంచర్లో సర్వే నివేదిక ఆధారంగా పార్కులో నర్సరీని ఏర్పాటు చేశారని ప్రస్తుతం ఈనర్సరీ స్థలాన్ని ఆక్రమించుకునేందుకు కొందరు ప్రయత్నం చేస్తున్నారని దీనిపై సమగ్ర విచారణ జరిపి నర్సరీ స్థలం పరిరక్షణకు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ శశికళ దేవేందర్ కమీషనర్కు విజ్ఞప్తి చేశారు.

## మాణిక్ప్రభు పాఠశాలలో స్వయం పాలన

**జహీరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** పట్టణంలోని మాణిక్ప్రభు ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి స్వయం పాలన దినోత్సవాన్ని ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకు న్నారు. డిఈఓగా గాయత్రి, ఎంఈఓగా ఐశ్వర్య, ప్రధానోపాధ్యాయులుగా గౌతమ్, ఉపాధ్యాయులుగా అఖిల, మేఘన, ప్రత్యూష, నందీశ్వర్రెడ్డి, విశాల్, అక్షయ్, వర్ధన్ విశాల్, సుమిత్ రామ్ రాథోడ్లు ఉపాధ్యాయు లుగా విదులు నిర్వహించి తమతోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఉపాధ్యాయులైన విద్యార్థులకు పాఠశాల బాధ్యులు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం వెంకటయ్య, ఉపాధ్యాయులు అరుణ, స్వరూప, నాగలక్ష్మి, కల్పన, అనిత, సునీత, సువర్ణ, రాజేశ్వరి, శివశంకర్లు పాల్గొన్నారు.

**కద్వల్ మండల ప్రజాపరిషత్ పాఠశాలలో...**

**సిర్గాపూర్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** మండలంలోని కద్వల్ గ్రామం లోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో బుధవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. ప్రధానోపాధ్యాయులుగా సాత్విక్, ఎంఈఓగా మధు, డిఈఓగా ప్రణీత్, జిల్లా పాలనాధికారిగా అక్షిత, ఉపాధ్యాయులుగా సావిత్రి,సాత్విక, భవాని, మహేష్, విష్ణు, శ్రద్ధ, అన్వేష్, సంజన, అలేఖ్యలు వ్యవహరించారు. ఉత్తమ ప్రతిభ చాటిన ఉపాధ్యాయులైన విద్యార్థులను పాఠశాల బాధ్యులు ప్రత్యే కంగా అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూమయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో 10 విద్యార్థులకు వీడ్కోలు

**-అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

**రామచంద్రాపురం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** వెలిమెలలోని తెలంగాణ మోడల్ పాఠశాలలలో బుధవారం 10 విద్యార్థులకు 9వ తరగతి విద్యా ర్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. 9 విద్యార్థులు నిర్వహించిన సాంస్కృ తిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎ.రామ్ ప్రసాద్ మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యను అందుకుని ఉన్నతులుగా ఎదిగేందుకు చొరవ తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఇంత వరకు పాఠశాల నుంచి 8 బ్యాచ్ విద్యార్థులు 10 పరీక్షలు రాసి మంచి శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారని గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం పాఠశాలలో విద్యను ఆర్జించిన 10 విద్యార్థులు ట్రిబుల్ ఐటిలో సీట్లు పొందినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన సమతా సైనిక్దళ్

**జహీరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** ఏప్రిల్ 14న నిర్వహించే భారత రాజ్యాంగ నిర్మాణ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్క రించుకుని అంబేద్కర్ విగ్రహం వద్ద మరమ్మతు పనులు (పాడైన గ్రిల్, గ్రానైట్, టైల్స్, లైటింగ్, వాటర్ ఫౌంటేన్ తదితర) చేయించాలని సమతి సైనిక్దళ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రవికుమార్, డివిజన్ అధ్యక్షుడు సురేష్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్రావు దృష్టికి తీసుకెళ్లారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమత సైనిక్ దళ్ నాయ కులు ఎమ్మెల్యేను కలుసుకుని వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా రవికుమార్, సురేష్ మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహం వద్ద మరమ్మతు లకు వెంటనే సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి పనులు పూర్తయ్యేలా చొరవ తీసుకుంటామని ఎమ్మెల్యే హామి చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ డివిజన్ కోశాధికారి కొనింటి నర్సింలు, యూత్ అధ్యక్షులు గోపాల్, నాయకులు ప్రేమ్, కృష్ణ, రవి పాల్గొన్నారు.

## రేజింతల్ పాఠశాలలో ఆకట్టుకున్న ప్రదర్శనలు

**న్యాల్కల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:**

మండలంలోని రేజింతల్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలో విద్యను ఆర్జిస్తున్న విద్యార్థులు 100కుపైగా సైన్స్ ప్రదర్శనలు ప్రదర్శించారు. థర్మకోల్, ప్లాస్టిక్ రహిత వర్కింగ్ మోదల్స్లను విద్యార్థులు తయారు చేసి ప్రదర్శించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ మారుతి, ఎంపిటిసి సభ్యులు, వ్యవసాయ అధికారి, కాంప్లెక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రేజింతల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు లాలయ్య, సఫియా సుల్తానా, నట్రాజ్, విద్యార్థులు, పోషకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైన్స్పై అవగాహన ఉండాలి

**కొల్చారం, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త:** విద్యార్థులకు సైన్స్పట్ల అవగాహన ఉండటమే కాకుండా అందులోని విషయాలను సమగ్రంగా, సృజనాత్మకత ద్వారా కొత్త విషయాలను తెలుసుకోవాలని భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎద గాలని ఆకాంక్షిస్తున్నట్లు రంగంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధా నోపాధ్యాయుడు ఉపేందర్రెడ్డి, సైన్స్ ఉపాధ్యాయురాలు ప్రమీల అన్నారు. కొల్చారం మండలం రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఫేయిర్ నిర్వహించారు. కొల్చారం మండలం రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల సైన్స్ ఉపాధ్యాయురాలు ప్రమీల ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రదర్శించిన 96 ప్రయోగాలను పాఠశాల ఆవరణలో ప్రదర్శించారు. ఈ ప్రయోగాలను పాఠ శాల ప్రధానోపాధ్యాయుడు ఉపేందర్రెడ్డి, ఉపాధ్యాయులు అలాగే నవ జీవన్, ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పరిశీలించి ప్రయోగాల ఉపయోగా లను అడిగి తెలుసుకున్నారు.

## క్యాన్సర్తో పోరాడుతున్న గిరిజన వికలాంగుడు

**వైద్యం ఖర్చు రూ.7 లక్షలు..ఆదుకోవాలని మొర**

**ఆర్థికసాయం కోసం ఎదురుచూపులు**

**ఘట్కేసర్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** క్యాన్సర్ రోగంతో ఓ గిరిజన వికలాంగుడు పోరాడుతూ ఆర్థికసాయం కోసం ఎదురుచూస్తున్నాడు. హైదరాబాద్ కప్రాకు బంజారీకాలనీకి చెందిన సబావట్ రమేశ్ పుట్టుకతోనే వికలాంగుడు కాగా గత సంవత్సర కాలంగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. వైద్యులను సంప్రదించగా రక్త పరీక్షలు, స్కానింగ్ చేయగా ప్యాంక్రియాటిక్ క్యాన్సర్గా నిర్ధారణ కాగా దీనికి తోడు అపెండిక్స్ఆపరేషన్ చేయాలని వైద్యులు చెప్పారు. ఆపరేషన్ చేయించుకోవడానికి రమేశ్ పలు ఆసుపత్రులకు వెళ్లి పరీక్షలు చేయించుకోగా శస్త్ర చికిత్స ఖరీదు రూ.7 లక్షలు అవుతుందని వైద్యులు చెప్పడంతో దిగాలుగా నొప్పిని భరిస్తూ ఏడాది కాలంగా నిస్సహాయస్థితిలో ఉన్నాడు. రమేశ్ ఘట్కేసర్లోని శ్రీవిద్యాఆసుపత్రిలో చేరగా వైద్యులు మందుల ద్వారా చికిత్స అందిస్తున్నారు. తన ఆర్థిక పరిస్థితి బాగా ఆపరేషన్ కోసం దాతలు తనకు సాయ ం అందించి ఆదుకోవాలని రమేశ్ కోరుతున్నాడు. రూ.7 లక్షలు వెచ్చించి ఆపరేషన్ చేయించుకునే పరిస్థితిలో తాను లేనని దాతలు ఉదారతతో ముందుకు వచ్చి తనకు సాయ ం అందించాలని సెల్ 9948067419 కు సంప్రదించి ఆర్థిక సహకారం చేయాలని రమేశ్ విజ్ఞప్తి చేస్తున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త:** నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు ఏఈ సతీష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం నాడు ఆయన మాట్లాడుతూ చిన్నశంకరంపేట 33/11 కేవి విద్యుత్ కేంద్రంలోని మరమ్మత్తుల కారణంగా మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు పట్టణ కేంద్రమైన చిన్నశంకరంపేటతో పాటు, రుద్రారం, చందంపేట,కామారం, పారిశ్రామిక వాడకు విద్యుత్ సరఫరా నిలిచిపోనుందని తెలిపారు. కావున రైతులు, వినియోగ దారులు సహకరించాలని ఆయన కోరారు.

## ఎల్లోయి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

**మనూర్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** మండలంలోని ఎల్గోయి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో విద్యను అందుకుంటున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను అందచేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు తుల్జమ్మ సిద్దారెడ్డి, ప్రదానోపాధ్యాయులు సంజీవరెడ్డి, దిగంబర్రెడ్డి, అశోక్ పాటిల్, శివాజీ రావు తదితరులు పాల్గొన్నారు.

## పుస్తెలు, మెట్టెలు అందజేత

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట మండలం కామారం గ్రామానికి చెందిన మల్లమ్మ,నర్సింలుల కూతురు స్వాతి వివాహానికి గ్రామమాజీ సర్పంచి గడీల హెమలత సుధాకర్ బుధవారం నాడు పుస్తెలు, మట్టెలను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

**కొల్చారంలో...**

**కొల్చారం, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన చింతల సాదుల సత్యమ్మ,సాయిలు కుమార్తె సహస్రకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామిరెడ్డి రఘువీరారెడ్డి సహకారంతో బుధవారం కొల్చారంలోని సాదుల సత్యమ్మ గృహానికి వెళ్లి పుస్తెలు,మట్టెలను బిజెపి నాయకులు అందచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కొల్చారం శాఖ భూత్ అధ్యక్షులు తుమ్మలి సంతోష్, మండల ఉపాధ్యక్షులు రాజుగారి కృష్ణ, బిజెపి నాయకులు తమ్మలి నవీన్ కుమార్తో పాటు తదితర బిజెపి నాయకులు ఉన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త:**

మండల పరిధి మిర్జాపల్లి గ్రామానికి చెందిన సిద్దిరాములు ఆనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా, ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్రావు రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని పంపగా బాధిత కుటుంబ సభ్యులకు మాజీ సర్పంచి జనార్ధన్, మనోజ్ కుమార్లు అందించారు. వీరి వెంట సంజీవులు, లక్ష్మయ్య,చింతల శంకర్,సంధిగారి మహేష్ గౌడ్, సంధిగారి చంద్రశేఖర్గౌడ్ తదితరులున్నారు.

## శెల్గిర పాఠశాలలో సైన్స్ దినోత్సవం

**మనూర్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** మండలంలోని శెల్గిర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ విజ్ఞాన దినోత్సవం (సైన్స్ డే)ను ఘనంగా జరుపుకున్నారు. సైన్స్ టాలెంట్ పరీక్షలో మండల స్థాయిలో మొదటి బహుమతిని పాఠశాల విద్యార్థి ఎ.శివకుమార్ కైవశం చేసుకున్నట్లు ప్రధానోపాధ్యాయురాలు అనిత వివరించారు. మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థి జిల్లా స్థాయిలో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. మొదటి స్థానం కైవశం చేసుకున్న విద్యార్థి శివకుమార్ను పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు మంజులదేవి, నర్సప్పలు ప్రత్యేకంగా అభినందించారు.

**చేర్యాల జడ్పీహెచ్ఎస్లో...**

**కంది, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** మండలంలోని చేర్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలో 9వ తగరతిలో విద్యను అందుకుంటున్న తేజస్వినీ మైదానంలో రంగులతో వేసిన సివి రామన్ చిత్ర పటం ఆకట్టుకుంది. విద్యార్థులు పలు సైన్స్ ప్రాజెక్టులు, మోడళ్లు ప్రదర్శిం చారు. 7వ తరగతి విద్యార్థులు మూడ నమ్మకాలపై ప్రదర్శన విజ్ఞాన దాయ కంగా ఉంది. ఈ సందర్భంగా విద్యార్థులకు సైన్స్క్విజ్, వ్యాస రచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట రాజయ్య, ఉపాధ్యాయులు జగన్ మోహన్రెడ్డి, స్వప్న, లక్ష్మయ్య, సోమ శేఖర్, రాజు, సంజీవులు, మీనాక్షి, నిర్మల, నర్సింలు, ధన్రాజ్, నాగేందర్, శోభ, సంహిత పాల్గొన్నారు.

**నస్కల్ పాఠశాలలో...**

**నిజాంపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :**

నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ ప్రాథమిక పాఠశాలలో నోబెల్ అవార్డు గ్రహీత భారతరత్న సర్ సివి. రామన్ జన్మదిన సందర్భంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు బుధవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల చేత సైన్స్ అంశాలపై వివిధ రకాల ఎగ్జిబిట్స్ తయారు చేయించడం జరిగింది. విద్యార్థులు తయారుచేసిన ఎగ్జిబిట్స్ పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సాగరిక ఎల్లయ్య, ఉపాధ్యాయులు రజని, మన్మథ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనలను తిలకిస్తున్న సీనియర్ న్యాయవాది కృష్ణగౌడ్

## పిల్లల్లో శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చాలి

**సీనియర్ న్యాయవాది క్రిష్ణగౌడ్**

**చేవెళ్ల,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** దేశ అభివృద్ధి ఒక శాస్త్ర సాంకేతిక రంగాల పై మాత్రమే ఆధారపడి ఉందని సీనియర్ న్యాయవాది క్రిష్ణగౌడ్ అన్నారు. బుధవారం చేవెళ్ల మండల పరిధిలోని కందవాడ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు జయకృష్ణ సమక్షంలో జాతీయ విజ్ఞాన దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధి ఒక శాస్త్ర, సాంకేతిక రంగాల పై మాత్రమే ఆధారపడి ఉందన్నారు. పిల్లల్లో శాస్త్రీయ దృక్ఫథాన్ని అలవర్చాలని ఉపాధ్యాయులకు సూచించారు. బాలలు శాస్త్ర వేత్తలుగా ఎదిగి భవిష్యత్తులో నూతన ఆవిష్కరణలు చేపట్టాలని సూచించారు. పిల్లలు చిన్న వయస్సులో మెదడుకు పదును పెడితే అద్భుతాలు సృష్టించవచ్చునని తెలిపారు. జాతీయ విజ్ఞాన దినోత్సవ సందర్భంగా వ్యాసరచన,క్విజ్, రంగోలి, పోస్టర్ ప్రదర్శనలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయకృష్ణ, దర్శన్గౌడ్, వసంత, నరేందర్, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం**

**కొందుర్గు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించి స్వయం పరిపాలన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా జరుపుకున్నారు. స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా లావణ్య, ఎంఈఓగా ప్రవంతి, డీఈఓగా బి.విజయ్కుమార్, ఆర్జేడీగా ప్రశాంత్కుమార్, కలెక్టర్గా కిరణ్కుమార్, విధులు నిర్వర్తించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎ.పుష్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయవంతం కావటానికి సహకరించిన ఉపాధ్యాయ బృందానికి ఆమె అభినందనలు తెలిపారు.

**ఆర్షియా బేగంకు ఉపాధ్యాయుల ఆర్థిక సహాయం**

కొందుర్గులో ఈనెల 24వ తేదిన పాఠశాల విద్యార్థిని ఆర్షియా బేగం ఇల్లు షార్ట్ సర్క్యూట్లో పూర్తిగా దగ్ధం కావటంతో స్పందించిన ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల బృందం బుధవారం 21 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని హెచ్ పుష్ప చేతుల మీదుగా అందజేశారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించాలి



విద్యార్థులకు చెక్కులను అందజేస్తున్న బీజేపీ నాయకులు

**చేవెళ్ల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని దేవుని ఎర్రవల్లి మాజీ సర్పంచ్ సామ మాణిక్యరెడ్డి అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని దేవుని ఎర్రవల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో కొండా విశ్వేశ్వర్రెడ్డి జన్మదినంను పురస్కరించుకుని పాఠశాలలో మొదటి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.2500ల చొప్పున చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, బీజేపీ నాయకులు శ్రీనివాస్,జిల్లా ఓబీసీ నాయకులు శ్రీనివాస్, రవీందర్,రామకృష్ణరెడ్డి,శ్రీనివాస్ గౌడ్,నర్సింలు, వెంకటయ్య,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి గ్రామర్ హై స్కూల్లో సైన్స్ ఫేయిర్



విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనలను తిలకిస్తున్న డైరెక్టర్,ప్రిన్సిపాల్

**చేవెళ్ల,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకు సైన్స్ ఫేయిర్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పాఠశాల డైరెక్టర్ నల్ల నాయుడు, ప్రిన్సిపాల్ నల్ల భారతి పేర్కొన్నారు. బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీ సత్యసాయి గ్రామర్ హై స్కూల్లో సైన్స్ ఫేయిర్ కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు విద్యార్థులు చేసిన ప్రదర్శనలను తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థుల ప్రతిభను, సృజనాత్మకతని,నైపుణ్యతలు ప్రశంసనీయమని కొనియాడారు. అనంతరం విద్యార్థులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక



మండల కమిటీకి నియామక పత్రం అందిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**కొడంగల్ రూరల్, ఫిబ్రవరి 28 (ప్రభాత వార్త):** ఎమ్మార్పీఎస్ కొడంగల్ మండల కమిటీని ఎన్నుకున్నారు. బుధవారం కొడంగల్లో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ ఆర్.అంజి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు కోడిగంటి మల్లికార్జున్ మాదిగ సమక్షంలో కమిటీని ఎన్నుకున్నట్లు ప్రకటించారు. మండల అధ్యక్షుడిగా దోమ అశోక్, ఉపాధ్యక్షుడిగా సిద్ధు, అధికార ప్రతినిధిగా నాగప్ప, ప్రధాన కార్యదర్శిగా మధు, కార్యదర్శిగా నరహరి, ప్రచార కార్యదర్శిగా శివకుమార్, కోషాధికారిగా చందు, గౌరవ సలహాదారులుగా భీమప్ప, కార్యవర్గ సభ్యులుగా మహేశ్, అశోక్, నవీన్, రాములు తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మల్కప్ప, అధికార ప్రతినిధి ప్రకాశ్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమిపూజ

**రామాయంపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఆర్. వెంకటాపూర్లో బుధవారం పుర్ర రామస్వామి ఆధ్వర్యంలో అంబేద్కర్ సం ఘం కమిటీ, ముఖ్య అతిథులు పాతూరి రాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు, జై భీమ్ అధ్యక్షులు లద్ద నర్సింలు మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బండారి కిషన్, గ్రామ పెద్దల సమక్షంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి భూమిపూజ చేశారు.